

RNI NO:TELTEL/ 2023/89546

# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక

రంగారెడ్డి | సంపుటి : 2 | సంచిక : 441 | పేజీలు : 12 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | బుధవారం 23 జూలై 2025 | వెల : 4/-

## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326

# అంతా డిజిటల్!






**24 లక్షల కోట్ల డిజిటల్ లావాదేవీలు**

**రెండవ స్థానంలో చైనా ఉంది**

**మూడో స్థానంలో జర్మనీ కొనసాగుతోంది..**

**నాలుగు స్థానంలో ఇండియా ఉంది.**

**డిజిటల్ లావాదేవీలలో దూసుకుపోతోంది**

న్యూఢిల్లీ

ప్రపంచ ఆర్థిక శక్తిగా అమెరికాకు పేరు ఉంది. రెండవ స్థానంలో చైనా ఉంది. మూడో స్థానంలో జర్మనీ కొనసాగుతోంది.. నాలుగు స్థానంలో ఇండియా ఉంది. తొలి మూడు దేశాలకు సాధ్యం కానిది.. ఆ మూడు దేశాలు చేయలేనిది భారత్ చేసింది. చేయడం మాత్రమే కాదు సరి కొత్త చరిత్ర సృష్టించింది.. ఆ మూడు దేశాలు కలలో కూడా ఊహించని అద్భుతాన్ని చేసింది. డిజిటల్ లావాదేవీలలో దూసుకుపోతోంది. ఫైవ్ స్టార్ హోటల్ నుంచి - మిగతా3లో



## కాంగ్రెస్‌కు బిగ్ షాక్

- 2018-2019 సంవత్సరానికి గానూ రూ.199.5 కోట్ల ట్యాక్స్
- మినహాయింపు ఇవ్వాలని కోరిన కాంగ్రెస్
- కాంగ్రెస్ విజ్ఞప్తిని తిరస్కరించిన ఇన్‌కమ్ ట్యాక్స్ ట్రిబ్యూనల్

### రామచందర్‌రావుకు దళిత బహుజనులంటే

# చిన్నచూపు

- టీ బీజేపీ చీఫ్ రామ్ చందర్‌రావుకి భట్టి విక్రమార్క స్ట్రాంగ్ కౌంటర్
- లీగల్ నోటీస్‌లకు తాను భయపడేవాడిని కాదు
- ఆయన ఇచ్చిన నోటీస్‌లకు సమాధానం చెబుతా
- వారికి మేలుచేసే పనులకు అడ్డు తగలడం బీజేపీ అధ్యక్షుడికి బాగా అలవాటు
- లోక్‌సభ, రాజ్యసభలో అందరినీ కలిసి మద్దతు అడుగుతాం
- సీఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో ఢిల్లీకి బృందంగా వెళ్తున్నామని వెల్లడి



హైదరాబాద్

బీజేపీ తెలంగాణ అధ్యక్షులు రామ్ చందర్‌రావుకు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. రామ్ చందర్ రావు భట్టికి పంపించిన లీగల్ నోటీస్‌లపై ఆయన స్పందించారు. లీగల్ నోటీస్‌లకు తాను భయపడేవాడిని కాదని.. ఆయన ఇచ్చిన నోటీస్‌లకు సమాధానం చెబుతానని తెలిపారు. మంగళవారం తెలంగాణ సచివాలయంలో మల్లు భట్టి విక్రమార్క మీడియాతో మాట్లాడారు. రామచందర్‌రావుకు దళిత బహుజనులంటే చిన్నచూపు ఉందని ధ్వజమెత్తారు. వారికి మేలుచేసే పనులకు అడ్డు తగలడం బీజేపీ - మిగతా3లో



## నగర వ్యాప్తంగా భారీ వర్షం

హైదరాబాద్

మరికాసేపట్లో నగర వ్యాప్తంగా కొన్ని ప్రాంతాల్లో భారీ వర్షం కురిసే అవకాశం ఉంది. ఈ మేరకు హైదరాబాద్ వాతావరణ కేంద్రం ఒక ప్రకటన విడుదల చేసింది. జీహెచ్ఎంసీ సహా నగర పరిసర ప్రాంతాల్లో భారీ నుంచి అతి భారీ వర్షం కురవనుందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. ప్రజలు అవసరమైతే తప్ప బయటకు రావొద్దని హెచ్చరికలు జారీ చేశారు. ముఖ్యంగా హైదరాబాద్ పరిధిలోని నార్సింగి, గండిపేట్, మణికొండ, ఖాజాగూడ, షేక్‌పేట్, టోలీచౌకి, ఆరంఘర్, మైలారదేవిపల్లి, గోల్కొండ, అత్తాపూర్, రాజేంద్రనగర్, బార్కాస్, శివరాంపల్లె, కాటేదాన్, చంద్రాయన పల్లె, కాటేదాన్, శంకరగుట్ట తదితర ప్రాంతాల్లో రెండు గంటల్లో అక్కడక్కడా భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ అధికారులు తెలిపారు. ఇక ఇతర ప్రాంతాల్లో తేలికపాటి వర్షం కురిసే అవకాశం ఉందని చెప్పారు. రాత్రి సమయంలోనూ మోస్తరు వర్షం కురిసే అవకాశం ఉందని అధికారులు అంచనా వేశారు. మరోవైపు సైబరాబాద్ పోలీసుల సైతం కీలక అడ్వైజరీ జారీ చేశారు. వాతావరణ సూచన దృష్ట్యా.. - మిగతా3లో




## రైతుల అవసరాలను తీర్చేందుకు అవసరమైన ఎరువులు ఉన్నాయి

- డీఏపీ ఎరువుల లభ్యతపై రాజ్యసభలో కేంద్రమంత్రి కీలక ప్రకటన..!
- ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో భారతదేశం 9.74 లక్షల టన్నుల డై-అమ్మోనియం ఫాస్ఫేట్‌ని దిగుమతి చేసుకుంది

## నన్ను పార్టీకి దూరం పెట్టే అధికారం మీకు ఎక్కడుంది?

- ఇలాంటి వాదనలు చేయడానికి వారి వద్ద ఎలాంటి ఆధారం ఉంది
- పలువురు ఎలాంటి ఆధారాలు లేకుండా మాట్లాడుతున్నారు
- వాటిన్నింటికీ స్పందించాల్సిన అవసరం తనకు లేదు
- కాంగ్రెస్ సీనియర్ నేత శశిథరూర్



## బీసీలను మోసం చేయడమే కాంగ్రెస్ అసలు వైఖరి

- 42 శాతం రిజర్వేషన్ మొదలుకొని బీసీ డిక్లరేషన్ వరకు అడుగడుగునా బీసీలను మోసం చేయడమే కాంగ్రెస్ అసలు వైఖరి
- కులగణన నుండి ప్రారంభించి, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకువస్తున్న ఆర్డినెన్స్ వరకు అన్ని స్థాయిల్లోనూ బీసీలను మోసం చేయడమే
- తాము తీసుకువచ్చిన చట్టం ఆమోదం పొందదని తెలిసినా, మరోసారి ఆర్డినెన్స్ పేరుతో కొత్త నాటకానికి కాంగ్రెస్ ప్రభుత్వం పాల్పడుతోంది



హైదరాబాద్

స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ మొదలుకొని బీసీ డిక్లరేషన్ వరకు అడుగడుగునా బీసీలను మోసం చేయడమే కాంగ్రెస్ అసలు వైఖరి అని బీఆర్ఎస్ పార్టీ ధ్వజమెత్తింది. అందుబాటులో ఉన్న బీసీ నేతలతో కేటీఆర్ సమావేశమై బీసీలకు కాంగ్రెస్ పార్టీ చేస్తున్న మోసంపై చర్చించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ పార్టీ మొదటి నుండి మోసపూరిత వైఖరినే అనుసరిస్తుందని - మిగతా3లో




## మీ ఎకానమీని కూల్చేస్తాం

- భారత్, చైనాలకు అమెరికా సెనేటర్ వార్నింగ్
- ధర తక్కువగా ఉందని రష్యా వద్ద క్రూడాయిల్‌ను కొనుగోలు చేయాలని చూస్తే మీ ఆర్థిక వ్యవస్థను నిట్ట నిలువునా కూల్చేస్తాం
- మీరు (భారత్,చైనా, బ్రెజిల్) చేస్తున్నది రక్తపాతం

## రాష్ట్రం నుంచి ఎన్నికైన భాజపా ఎంపీలు రాజీనామా చేయాలి



- "రామచందర్‌రావు మరోసారి తన నిజస్వరూపం బయట పెట్టుకున్నారు
- బీసీల రిజర్వేషన్లను 9వ షెడ్యూల్‌లో చేర్చడం అసాధ్యం అంటున్నారు
- పొరుగు రాష్ట్రం తమిళనాడులో రిజర్వేషన్లు పెంచారు.

### పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో

## తెలంగాణ అపూర్వ ప్రగతి సాధించింది

- 2013 నుంచి 2024 వరకు రాష్ట్ర తలసరి ఆదాయం 84.3 శాతం పెరిగింది
- తెలంగాణ సాధించిన విజయాన్ని నిన్న పార్లమెంటులో ఆర్థిక శాఖ మంత్రి కూడా నిర్ధారించారు.
- తలసరి ఆదాయంలో తెలంగాణ దేశంలోని ప్రధాన రాష్ట్రాలలో మూడో స్థానంలో నిలిచింది
- బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు

హైదరాబాద్

పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో తెలంగాణ అపూర్వ ప్రగతి సాధించిందని బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు తెలిపారు. 2013 నుంచి 2024 వరకు రాష్ట్ర తలసరి ఆదాయం 84.3 శాతం పెరిగిందని అన్నారు. - మిగతా3లో



## రాష్ట్రపతికి కోర్టు గడువు విధించవచ్చా?

- కేంద్ర, రాష్ట్రాలకు సుప్రీం నోటీసులు
- శాసనసభలు ఆమోదించిన బిల్లులపై ఆయా రాష్ట్రాల గవర్నర్లు, రాష్ట్రపతి ఒక కాల వ్యవధిలోగా చర్యలు తీసుకోవాలని పేర్కొన్న గత ఏప్రిల్‌లో సుప్రీంకోర్టు
- అభిప్రాయాలు తెలియజేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు అత్యున్నత న్యాయస్థానం నోటీసులు
- తనకు రాజ్యాంగంలోని 143(1) అధికరణం ద్వారా సంక్రమించిన అధికారాలను ఉపయోగించుకొని 14 కీలక ప్రశ్నలను అత్యున్నత న్యాయస్థానం ముందుంచిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము



# ‘మీ ఎకానమీని కూల్చేస్తాం’

**వాషింగ్టన్:** ఉక్రెయిన్‌పై యుద్ధం చేస్తున్న రష్యాను ఆర్థికంగా దెబ్బకొట్టేందుకు అమెరికా ప్రయత్నాలు ముమ్మరం చేస్తోంది. ఇందులో భాగంగా అమెరికా కాంగ్రెస్ (పార్లమెంటు) సభ్యుడు లిండ్సే గ్రాహం భారత్, చైనాతో పాటు ఇతర దేశాలకు హెచ్చరికలు జారీ చేశారు. ధర తక్కువగా ఉందని రష్యా వద్ద క్రూడాయిల్‌ను కొనుగోలు చేయాలని చూస్తే మీ ఆర్థిక వ్యవస్థను నిట్ట నిలువునా కూల్చేస్తామని ఆయా దేశాలకు వార్నింగ్ ఇచ్చారు. ఇంతకు ముందు గ్రాహం రష్యా నుంచి ఆయా ఉత్పత్తుల్ని కొనుగోలు చేస్తున్న దేశాలపై 500 శాతం టారిఫ్ విధించాలనే ప్రతిపాదనలు తెచ్చారు. ఈ క్రమంలో మరోసారి టారిఫ్ ధరల్ని ప్రస్తావిస్తూ ఆయా దేశాలపై విమర్శలు గుప్పించారు. ఫాక్స్ మీడియాతో మాట్లాడుతూ.. ‘రష్యా వద్ద తక్కువ ధరకే ఆయిల్ దొరుకుతుందని కొనుగోలు చేస్తున్న బ్రెజిల్,చైనాతో పాటు భారత్‌కు నేను చెప్పున్నది ఒకటే.



కీవ్ వద్ద ఆయిల్ కొనుగోలు చేస్తున్న దేశాలతో ఈ యుద్ధం(టారిఫ్) కొనసాగుతుంది. ఈ యుద్ధంలో సంబంధిత దేశాల్ని చీల్చి చెండాడుతాం. ఆర్థిక వ్యవస్థను కూల్చేస్తామని పునరుద్ఘాటించారు.

మీరు (భారత్,చైనా, బ్రెజిల్) చేస్తున్నది రక్తపాతం. ఎవరైనా అతన్ని ఆపే వరకు అతను (పుతిన్) ఆగడు అంటూనే.. రష్యాపై ప్రత్యక్షంగా బెదిరింపులకు దిగారు. ట్రంప్‌తో ఆటలాడుకోవాలని చూస్తే ప్రమాదాన్ని ఏరికోరి తెచ్చుకున్నట్లే. మీ చేష్టల ఫలితంగా మీ దేశ ఆర్థిక వ్యవస్థకే నష్టం వాటిల్లుతుందని ధ్వజమెత్తారు. కాగా, ఉక్రెయిన్‌పై యుద్ధం చేస్తున్న రష్యా తీరును అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తప్పుబడుతూ వస్తున్నారు. ఈ క్రమంలో యుద్ధాన్ని ఆపేలా చర్చలకు రావాలని ట్రంప్.. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌ను ఆదేశించారు. ఈ బెదిరింపుల్ని రష్యా ఖండించింది. అమెరికా మాపై ఎలాంటి ఆంక్షలు విధించినా ఎదుర్కొనేందుకు తాము సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేసింది.

# ధన్‌ఖడ్ రాజీనామా.. కారణాలు అవేనా?

**ఇంటర్నెట్ డెస్క్:** ఉపరాష్ట్రపతిగా ఇంకా రెండేళ్ల పదవీకాలం ఉన్నప్పటికీ రాజీనామా చేస్తూ జగదీప్ ధన్‌ఖడ్ తీసుకున్న అనూహ్య నిర్ణయం దేశ రాజకీయాల్లో సంచలనం రేపింది. అనారోగ్య కారణాలతోనే రాజీనామా చేసినట్లు ఆయన పేర్కొన్నప్పటికీ విపక్షాలు మాత్రం అనుమానాలు వ్యక్తం చేస్తున్నాయి. ఈ వ్యవహారంపై అధికార కూటమి నేతలు మౌనం వహించగా.. ప్రధాని సహా పలువురు ఇప్పుడిప్పుడే స్పందిస్తున్నారు. ఈ క్రమంలోనే ఉపరాష్ట్రపతి పదవి నుంచి వైదొలగడంపై పలు విశ్లేషణలు తెరమీదకు వచ్చాయి.

**నీతీశ్ కుమార్ కోసమే..?**

బిహార్ ముఖ్యమంత్రిగా ఉన్న నీతీశ్ కుమార్‌ను తదుపరి ఉపరాష్ట్రపతిగా చేయాలన్న ఉద్దేశంతోనే ధన్‌ఖడ్ రాజీనామా చేశారనే చర్చ నడుస్తోంది. భాజపా నేతలు చేస్తున్న ప్రకటనలు దీనికి మరింత బలాన్ని చేకూరుస్తున్నాయి. నీతీశ్ ఉపరాష్ట్రపతి కావడంలో తప్పేంటని బిహార్ మంత్రి నీరజ్ కుమార్ సింగ్ వ్యాఖ్యానించారు. నీతీశ్ ఆ పదవిలో ఉంటే రాష్ట్రానికి ఎంతో మంచిదని, అందరూ అదే కోరుకుంటున్నారని మరో భాజపా ఎమ్మెల్యే హరిభూషణ్ ఠాకూర్ చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. ప్రస్తుతం అదే రాష్ట్రానికి చెందిన జేడీయూ నేత హరివంశ్ రాజ్యసభ



డిప్యూటీ ఛైర్మన్‌గా ఉన్నారు. మరోవైపు నీతీశ్‌కు ఉపరాష్ట్రపతి కావాలని ఉందనే విషయంపై గతంలోనూ ఊహాగానాలు వచ్చాయి. ఇదే విషయంపై అనేక మంది ఆ పార్టీ నేతలు తమను సంప్రదించారని భాజపా మాజీ ఎంపీ, దివంగత నేత సుశీల్ కుమార్ 2022లో పేర్కొన్నారు.

**అవమానంగా భావించారా..?**

వర్షాకాల సమావేశాల తొలిరోజు జరిగిన పరిణామాలు కూడా ధన్‌ఖడ్ రాజీనామా వెనక కారణాలనే వాదన ఉంది. జస్టిస్ యశ్వంత్ వర్మ అభిశంసన కోరుతూ 68 మంది విపక్ష ఎంపీలు సంతకాలు చేసిన నోటీసు తనకు అందిందని, దాన్ని అంగీకరిస్తున్నట్లు ఆయన వెల్లడించడం.. అధికార పార్టీకి మింగుడుపడని విషయంగా మారినట్లు సమాచారం. ఈ అంశానికి సంబంధించి లోక్‌సభలో ప్రభుత్వం తీర్మానం ప్రవేశపెడుతున్న సమయంలోనే రాజ్యసభ ఛైర్మన్ దీన్ని అంగీకరించడం తొందరపాటు చర్యగా అధికార పార్టీ భావించిందనే వాదన ఉంది. సోమవారం సాయంత్రం నిర్వహించిన బిజినెస్ అడ్వైజరీ కమిటీ సమావేశానికి భాజపా అధ్యక్షుడు జేపీ నడ్డా, పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు హాజరుకాకపోవడం ధన్‌ఖడ్‌కు ఆగ్రహం తెప్పించిందని సమాచారం. దీంతో రాజ్యసభ ఛైర్మన్ సభను మంగళవారం మధ్యాహ్నానికి వాయిదా వేశారని తెలుస్తోంది. ఇలా సోమవారం మధ్యాహ్నం నుంచి సాయంత్రం వరకు జరిగిన పరిణామాలపైనా తాజాగా చర్చ నడుస్తోంది. ఈ అంశాలను కాంగ్రెస్ సహా విపక్షాలు ప్రస్తావిస్తున్నాయి.

# నా బ్యాటరీ నేనే మార్చుకుంటా!

రోబోలు రోజు రోజుకూ తెలివిమీరి పోతున్నాయి. అలసట, శ్రమ, కోపతాపాలేవీ లేకుండా రోజంతా పనిచేయగలవు కాబట్టి మనిషి కూడా వాటికి మరిన్ని హంగులు చేరుస్తున్నాడు. ఈ క్రమంలో బ్యాటరీల్లో ఛార్జీలైపోతే తనంతట తానే వాటిని మార్చుకునే సరికొత్త రోబోను సిద్ధం చేసింది.. యూబీటెక్ కంపెనీ! వాకర్ ఎస్2 అని పిలుస్తున్న ఈ హ్యూమనాయిడ్ రోబోలో రెండు బ్యాటరీలుంటాయి. ఒకదాంట్లో ఛార్జ్ అయిపోతోందని తెలిస్తే చాలు.. ఈ రోబో దగ్గరలో ఏర్పాటు చేసిన బ్యాటరీ స్టేషన్‌కు వెళ్లి ఒకదాని తరువాత ఒకటి తీసేసి ఫుల్ ఛార్జ్ ఉన్నవాటిని అమర్చుకుంటుంది. ఒక బ్యాటరీలో ఛార్జ్ అయిపోతోంది అనగా వాకర్ ఎస్2 బ్యాటరీ స్టేషన్‌కు వెళ్లి తన మొండెం భాగాన్ని సరైన పొజిషన్‌లో ఉంచి చేతుల చివరలో ఉన్న టూల్స్ సాయంతో బ్యాటరీని తొలగించుకుంటుంది. స్టేషన్‌లోని బ్యాటరీని బిగించుకుంటుంది. వాకర్ ఎస్2లోని కెమెరాలు బ్యాటరీపై ఉండే పచ్చటి లైట్ ఆధారంగా ఎంత ఛార్జ్ అయ్యిందో తెలుసుకుంటుందట. అచ్చం మనిషిలాగే రెండు కాళ్లపై నడిచే ఈ వాకర్ ఎస్2 సుమారు 5.6 అడుగుల ఎత్తు ఉంటుంది. అత్యవసర పరిస్థితుల్లో దీన్ని ఆఫ్ చేసేందుకు కూడా ఒక బటన్ ఏర్పాటు చేశారు. మరిన్ని వివరాల కోసం ఇంకొంత కాలం వేచి ఉండాల్సిందే. విద్యుత్తుతో నడిచే వాహనమైనా, ఇతరాలైనా పనిచేయాలంటే కరెంటు ప్లగ్‌కు కనెక్ట్ అయినా అయి ఉండాలి. లేదంటే బ్యాటరీలో ఎంతో కొంత ఛార్జ్ ఉండాలి. ఛార్జింగ్



చేసుకునేందుకు కొంత సమయం పడుతుందన్నది మనకు తెలిసిందే. ఇలా కాకుండా సెకన్లలో బ్యాటరీలను మార్చుకునే వాహనాలు కూడా ఇప్పుడు అందుబాటులో ఉన్నాయి. ఈ సౌకర్యాన్ని యూబీటెక్ ఇప్పుడు రోబోలకు అందించిందన్నమాట. ఇట్లాంటి రోబోలున్నాయి అనుకోండి.. ఫ్యాక్టరీల్లో కాఫీ, టీ, లంచ్ బ్రేకుల్లాంటివి అస్సలు ఉండవన్నమాట. అంతేకాదు...బ్యాటరీలు మార్చడానికి మనిషి అవసరమూ ఉండదు. ఫ్యాక్టరీల్లో అక్కడక్కడ బ్యాటరీ ఛార్జింగ్ స్టేషన్లు ఏర్పాటు చేస్తే సరి. టెస్లా సంస్థకు చెందిన ఆప్టిమస్, టెస్లా బోట్, బోస్టన్ డైనమిక్స్ సిద్ధం చేస్తున్న అట్లాస్, ఫిగర్ ఏఐ రోబోలన్నింటిలో బ్యాటరీలు ఫిక్స్ అయిపోయి ఉంటాయి. ఛార్జ్ అయిపోతే దగ్గరలో ఉండే సాకెట్‌లోకి ప్లగ్ పెట్టి ఛార్జ్ చేసుకోవాలి. ఒక్క అజిలిటీ రోబోటిక్స్ మాత్రమే బ్యాటరీలను మార్చుకునేందుకు అవకాశం కల్పించింది

# ఏఐ హబ్‌గా భారత్

**బెంగళూరు :** ఈ ప్రపంచంలో ఎక్కడైనా సరే ఉత్పత్తికి తగ్గట్టుగా డిమాండ్ ఉంటేనే ఉపాధి లభిస్తుంది. ఉత్పత్తి అధికంగా ఉండే డిమాండ్ తక్కువగా ఉంటే ఉపాధి అవకాశాలు దెబ్బతింటాయి. అలాగే డిమాండ్ అధికంగా ఉండి ఉత్పత్తి తక్కువగా ఉంటే అప్పుడు కూడా ఉపాధి అవకాశాలు ప్రభావితమవుతాయి.. అందువల్లే ఉత్పత్తికి, డిమాండుకు వ్యత్యాసం ఉండకూడదని.. ఇవి రెండు సమాంతరంగా సాగిపోవాలని ఆర్థిక నిపుణులు చెబుతుంటారు. దీనినే ఆర్థిక శాస్త్ర పరిభాషలో క్షీణోపాంత సూత్రం అని పిలుస్తుంటారు. నేటి కాలంలో ఈ సిద్ధాంతాన్ని అనేక దేశాలు పాటిస్తుంటాయి.. కాకపోతే గడిచిన కొంతకాలంగా అన్ని దేశాలు అడ్డగోలు విధానాలను పాటిస్తున్న నేపథ్యంలో డిమాండ్ సప్లై అనే సిద్ధాంతం తడబాటుకు గురవుతోంది. అందువల్లే అన్ని దేశాలు ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నాయి.ప్రస్తుతం ప్రపంచం కృత్రిమ మేధ వెంట పరుగులు తీస్తోంది. ఓపెన్ ఏఐ అనే కంపెనీ ఈ సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుబాటులోకి తీసుకొచ్చింది. అధిక్రమ క్రమంగా అన్ని రంగాలలో విస్తరించడం మొదలు పెట్టింది. ప్రస్తుతం ఓపెన్ ఏఐ, మెటా, గూగుల్, మైక్రోసాఫ్ట్, ట్విట్టర్ వంటి టాప్ ఐటి కంపెనీలు కృత్రిమ మేధ లో సరికొత్త ప్రయోగాలు చేస్తున్నాయి. ఇవి ఎన్ని రకాలుగా ప్రయోగాలు చేసినప్పటికీ వినియోగం అనేది అంతిమంగా ఉండాలి. వినియోగం అనేది సరైన స్థాయిలో లేనప్పుడు కంపెనీలు తయారు చేసిన సాంకేతిక పరిజ్ఞానానికి అర్థం లేదు. అయితే మారుతున్న కాలానికి అనుగుణంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించకపోతే మనుషులు వెనుకబడిపోతారు. ఈ విషయాన్ని గుర్తించి కేంద్రం సమూల సంస్కరణలకు శ్రీకారం చుట్టే దిశగా అడుగులు వేసింది. బహుశా ప్రపంచంలో ఈ స్థాయిలో ఏ ప్రభుత్వం కూడా ఆలోచించలేదు. కృత్రిమ మేధ వినియోగం పెరిగిపోతున్న నేపథ్యంలో.. ఆ సాంకేతిక పరిజ్ఞానాన్ని వాడే దిశగా కేంద్రం అడుగులు వేస్తోంది. ముఖ్యంగా 10 లక్షల మంది సిటిజన్లకు కృత్రిమ మేధ ఎలా వాడాలో ఉచితంగా శిక్షణ ఇవ్వనుంది. ఇదే విషయాన్ని కేంద్రమంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడించారు.. ఈ ప్రకారం వచ్చే కొద్ది రోజుల్లో కృత్రిమ మేధ మార్కెట్లో భారత్ మొదటి స్థానాన్ని ఆక్రమించే అవకాశం ఉంది.కృత్రిమ మేధ లో భారతదేశానికి చెందిన కంపెనీలు కూడా పనిచేస్తున్నాయి.. దిగ్గజ సంస్థలు చేయలేని అద్భుతాలను చేసి చూపిస్తున్నాయి.. ఇప్పటికే వాట్సాప్ లో మన దేశం లో భాషలను మొత్తం అనుసంధానం చేసే విధంగా పుచ్ ఏఐని అర్జిత్ జైన్ అనే వ్యక్తి ప్రవేశపెట్టాడు.. అరవింద్ శ్రీనివాస్ అనే వ్యక్తి ప్రీ ఫ్లెక్సిటీ అనే ఏఐ టెక్నాలజీని రూపొందించాడు. ఇవన్నీ కూడా దిగ్గజ సంస్థల టెక్నాలజీని మించిపోయాయి. ఒక రకంగా ఐ, గూగుల్ ప్లే స్టోర్ లో టాప్ స్థానంలో ఉన్నాయి. ఆర్టిఫిషల్ ఇంటెలిజెన్స్ మీద ఇప్పుడే ప్రారంభ ప్రయోగాలు జరుగుతున్న నేపథ్యంలో.. ఇందులో భారత ఐటీ నిపుణులు అత్యంత కీలకంగా పనిచేస్తున్నారు. టాప్ కంపెనీలలో పనిచేస్తున్న నిపుణులు మొత్తం భారతదేశానికి చెందినవారే. వారంతా వేలకోట్ల ప్యాకేజీ ఆదుకుంటున్నారు.. అయితే త్వరలో భారత నిపుణులు కంపెనీలు ఏర్పాటు చేసే అవకాశం లేకపోలేదు. ఒకవేళ ఈ కంపెనీలు గనుక ఏర్పాటు అయితే.. కృత్రిమ మేధ లో సమూల మార్పులు వచ్చే అవకాశం ఉంది. భారతదేశం ప్రస్తుతం ప్రపంచంలో అతిపెద్ద వినియోగదారుల మార్కెట్ గా ఉంది కాబట్టి .. కృత్రిమ మేధకు జనాలను అలవాటు చేయిస్తే.. ఆ కంపెనీలకు తిరుగు ఉండదు.ఉదాహరణకు డిజిటల్ చెల్లింపులను తీసుకుంటే.. ప్రపంచంలో అత్యధికంగా యూపీఐ పేమెంట్లు చేస్తున్న దేశంగా భారత్ నిలిచింది.. జూన్ నెలలో 24.3 లక్షల కోట్ల నగదు లావాదేవీలు జరిగాయి. దీన్ని బట్టి భారత్ డిజిటల్ చెల్లింపుల్లో ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. అయితే ఇక్కడ జనానికి కృత్రిమ మేధను వాడే అలవాటు చేయిస్తే భారత్ నెంబర్ వన్ స్థానంలో నిలుస్తుంది. దాంతోపాటు ఉపాధి అవకాశాలు కూడా పెరుగుతాయి . దానికి అనుబంధంగా మరిన్ని కంపెనీలు వస్తాయి. అప్పుడు దేశ జిడిపి పెరుగుతుంది.. ఇతర వ్యాపారాలు కూడా ముమ్మరం అవుతాయి. ఇవన్నీ దృష్టిలో పెట్టుకొని కేంద్ర మందిని అశ్విని వైష్ణవ్ ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది.

## రాష్ట్రపతికి కోర్టు గడువు విధించవచ్చా..?

**ఇంటర్నెట్‌డెస్క్:** శాసనసభలు ఆమోదించిన బిల్లులను గవర్నర్లు, రాష్ట్రపతి నిర్దిష్ట గడువులోగా ఆమోదించాలంటూ కోర్టులు వారిని నిర్దేశించవచ్చా అనే అంశంపై మం గళవారం సుప్రీంకోర్టు లో విచారణ జరిగింది. దీనిపై అభిప్రాయాలు తెలియజేయా లని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు అత్యున్నత



న్యాయస్థానం నోటీసులు జారీ చేసింది. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని ఐదుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం ఈ విచారణను చేపట్టింది. వచ్చే మంగళవారం నాటికి దీనిపై స్పందన తెలియజేయాలని ఆదేశించింది. ఇది ఒక రాష్ట్రానికి సంబంధించిన విషయం మాత్రమే కాదని, మొత్తం దేశానికి సంబంధించిన విషయమని గమనించాలని ఈసందర్భంగా వ్యాఖ్యానించింది. శాసనసభలు ఆమోదించిన బిల్లులపై ఆయా రాష్ట్రాల గవర్నర్లు, రాష్ట్రపతి ఒక కాల వ్యవధిలోగా చర్యలు తీసుకోవాలని గత ఏప్రిల్‌లో సుప్రీంకోర్టు పేర్కొంది. దీనిపై స్పందించిన రాష్ట్రపతి ద్రౌపది ముర్మ తనకు రాజ్యాంగంలోని 143(1) అధికరణం ద్వారా సంక్రమించిన అధికారాలను ఉపయోగించుకొని 14 కీలక ప్రశ్నలను అత్యున్నత న్యాయస్థానం ముందుంచారు. ప్రజా ప్రయోజనంతో ముడిపడివున్న చట్టపరమైన అంశాలపై రాష్ట్రపతి సుప్రీంకోర్టు అభిప్రాయం తెలుసుకునేందుకు ఆ కోర్టు ముందు తన ప్రశ్నను ఉంచవచ్చుని, సుప్రీంకోర్టు దానిపై విచారణ జరిపి తన అభిప్రాయాన్ని రాష్ట్రపతికి తెలియజేయవచ్చుని 143(1) అధికరణం తెలియజేస్తోంది.

## కాంగ్రెస్‌కు బిగ్ షాక్

**న్యూఢిల్లీ:** కాంగ్రెస్‌కు బిగ్ షాక్ తగిలింది. 2018–2019 సంవత్సరానికి గానూ రూ.199.5 కోట్ల ట్యాక్స్ నుంచి మినహాయింపు ఇవ్వాలని కోరుతూ కాంగ్రెస్ ఇన్‌కమ్ ట్యాక్స్ అప్పిలేట్



ట్రిబ్యూనల్‌ను ఆశ్రయించింది. ఇన్‌కమ్ ట్యాక్స్ ట్రిబ్యూనల్ కాంగ్రెస్ విజ్ఞప్తిని తిరస్కరించింది. పన్ను మినహాయింపు ఇవ్వడం అంటే ఇన్‌కమ్ ట్యాక్స్ చట్టంలోని సెక్షన్ 13ఏను ఉల్లంఘించినట్లే అవుతుందని స్పష్టం చేసింది. ఈ మేరకు అందుకు గల కారణాల్ని ఇన్‌కమ్ ట్యాక్స్ ట్రిబ్యూనల్ ప్రస్తావించింది. కాంగ్రెస్ పార్టీ తన ఆదాయపు పన్ను రిటర్న్‌ను 2019 ఫిబ్రవరి 2న ఫైలింగ్ చేసింది. ఇది 2018 డిసెంబర్ 31 చివరి తేదీ లోపు చేయాల్సి ఉంటుంది. సెక్షన్ 139(1) ప్రకారం డ్యూ డేట్ కింద రాకపోవడం వల్ల, సెక్షన్ 13%ూ% ప్రకారం మినహాయింపు పొందలేకపోయింది. దీనికి తోడు పార్టీ ఇన్ కమ్ ట్యాక్స్ నియమాలకు విరుద్ధంగా నగదు విరాళాలు సేకరించింది. పార్టీ సేకరించిన రూ.14.49 లక్షల నగదులో విరాళాలు అందించిన దాత రూ.2వేల కంటే ఎక్కువ మొత్తంలో సమర్పించారు. తద్వారా సెక్షన్ 13%ూ%(డీ) నిబంధనలను ఉల్లంఘించింది. రాజకీయ పార్టీలు మినహాయింపులు పొందాలంటే కఠినమైన నిబంధనలు పాటించాలి. చారిటబుల్ ట్రస్టులుకి ఉన్న వెసులుబాటు రాజకీయ పార్టీలకు వర్తించదు. దీంతో తాజా ట్యాక్స్ ట్రిబ్యూనల్ నిర్ణయం కాంగ్రెస్‌కు ఎదుదెబ్బ తగిలినట్లైంది.

## రైతుల అవసరాలను తీర్చేందుకు అవసరమైన ఎరువులు ఉన్నాయి

దేశీయ డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకొని ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో భారతదేశం 9.74 లక్షల టన్నుల డై-అమ్మోనియం ఫాస్ఫేట్‌ని దిగుమతి చేసుకుందని కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. ప్రస్తుత సంవత్సరానికి డీఏపీ దిగుమతికి గణాంకాలను




రసాయనాలు, ఎరువుల శాఖ సహాయ మంత్రి అనుప్రియ పటేల్ రాజ్యసభలో వెల్లడించారు. భారతదేశం ఏప్రిల్‌లో 2.89 లక్షల టన్నులు, మేలో 2.36 లక్షల టన్నులు, జూన్‌లో 4.49 లక్షల టన్నులు దిగుమతి చేసుకుందని చెప్పారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో 45.69 లక్షల టన్నులు, 2023-24 ఆర్థిక సంవత్సరంలో 55.67 లక్షల టన్నులు, 2022-23 ఆర్థిక సంవత్సరంలో 65.83 లక్షల టన్నులు, 2021-22 ఆర్థిక సంవత్సరంలో 54.62 లక్షల టన్నులు, 2020-21 ఆర్థిక సంవత్సరంలో 48.82 లక్షల టన్నులు దిగుమతి చేసుకుందని వివరించారు. యూరియాను 2024-25లో 56.47 లక్షల టన్నులు, 2023-24లో 70.42 లక్షల టన్నులు, 2022-23లో 75.80 లక్షల టన్నులు, 2021-22లో 91.36 లక్షల టన్నులు, 2020-2లో 98.28 లక్షల టన్నులు దిగుమతి చేసుకున్నట్లు వివరించింది. ఖరీఫ్ నేపథ్యంలో రైతుల అవసరాలను తీర్చేందుకు అవసరమైన ఎరువులు ఉన్నాయని తెలిపారు. ఖరీఫ్ సీజన్‌లో రసాయన ఎరువుల అవసరం గతేడాది కంటే ఎక్కువగా ఉందన్నారు. రుతుపవనాలతో పాటు సాగు విస్తీర్ణం పెరిగింది. ఏప్రిల్ 2010 నుంచి కేంద్రం ఫాస్ఫేటిక్, పొటాసిక్ (%ూడఖ%) ఎరువుల కోసం పోషక ఆధారిత సబ్సిడీ (%చీదీూ%) విధానాన్ని అమలు చేసింది. ఎరువుల డిమాండ్, ఉత్పత్తి మధ్య అంతరాన్ని దిగుమతుల ద్వారా తీరుస్తామని కేంద్రమంత్రి అనుప్రియ పటేల్ చెప్పారు. భౌగోళిక రాజకీయ కారణంగా సరఫరాలో గొలుసులో ఎదురైన అంతరాయాల ప్రభావాన్ని తగ్గించేందుకు.. ఎరువుల కంపెనీలు నిరంతరాయంగా సరఫరాను చేసేలా డీఏపీ ఉత్పత్తి చేసే దేశాలతో దీర్ఘకాలిక ఒప్పందాలను కుదుర్చుకున్నాయి.ఖ

## నన్ను పార్టీకి దూరం పెట్టే అధికారం మీకు ఎక్కడుంది?

ఇంటర్నెట్‌డెస్క్: కాంగ్రెస్ సీనియర్ నేత శశిథరూర్ కు సొంత పార్టీ నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. ఈ క్రమంలో అతన్ని పార్టీ కార్యకలాపాలకు దూరం పెడుతున్నామంటూ కాంగ్రెస్ కు చెందిన మరోనేత మురళీధరన్ తీవ్ర వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే. తాజాగా థరూర్ స్పందిస్తూ.. అలా చెప్పడానికి ఆయనకు పార్టీలో ఏ అధికారం ఉందని ప్రశ్నించారు. మురళీధరన్ వ్యాఖ్యలపై విలేకరులు ప్రశ్నించగా.. థరూర్ స్పందిస్తూ.. ఇలాంటి వాదనలు చేయడానికి వారి వద్ద ఎలాంటి ఆధారం ఉందని ప్రశ్నించారు. ఈ వ్యాఖ్యలు చేస్తున్నవారికి పార్టీలో ఏ అధికారం లేదంటూ మురళీధరన్‌ను ఉద్దేశించి పేర్కొన్నారు. పలువురు ఎలాంటి ఆధారాలు లేకుండా మాట్లాడుతున్నారని, వాటిన్నింటికీ స్పందించాల్సిన అవసరం తనకు లేదన్నారు. వేరేవాళ్ల ప్రవర్తన గురించి తనను అడగొద్దని. తన గురించి మాత్రమే మాట్లాడతానని వ్యాఖ్యానించారు. పార్టీ ప్రయోజనాల కంటే దేశానికే ప్రాధాన్యం ఇవ్వాలని థరూర్ పలుమార్లు ఉద్ఘాటించారు. దీనిపై మురళీధరన్ మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. శశిథరూర్ తన తీరు మార్చుకునే వరకు తిరువనంతపురంలో నిర్వహించే పార్టీ కార్యక్రమాలకు ఆహ్వానించబోమన్నారు. మాతో కలిసి లేరు కాబట్టి.. ఆయన్ను బహిష్కరించే ప్రశ్నే ఉత్పన్నం కాదన్నారు. ఆయనపై ఎలాంటి చర్యలు తీసుకోవాలో పార్టీ అధిష్ఠానం నిర్ణయిస్తుందని తెలిపారు. కేరళలోని యూడీఎఫ్ నేతల్లో సీఎం అభ్యర్థిగా శశిథరూర్ వైపే మొగ్గు ఉందంటూ ఓ సర్వేకు సంబంధించిన పోస్టుపైన మురళీధరన్ గతంలోనూ విరుచుకుపడ్డారు. ఆయన ఏ పార్టీకి చెందినవారో

# రామచందర్‌రావుకు దళిత బహుజనులంటే చిన్నచూపు

-మొదటిపేజీ తరువాయి

అధ్యక్షుడికి బాగా అలవాటని మండిపడ్డారు మల్లు భట్టి విక్రమార్క. హెచ్‌సీయూ ఘటనలో ఆయన పాత్ర కూడా ఉందని అందరికీ తెలుసునని చెప్పుకొచ్చారు. బీసీ రిజర్వేషన్లు మీరే చెప్పారు మీరే చేయాలని అనడం ఏంటని ప్రశ్నించారు. బీజేపీలో తీర్మానం చేయాలని తాము అడగటం లేదని.. కేంద్రప్రభుత్వం చేయాలని మాత్రమే తాము కోరుతున్నామని.. ఆయనకు ఈ విషయం సరిగా అర్థం కానట్లు ఉందని చెప్పుకొచ్చారు. తెలంగాణ కులగణన, రిజర్వేషన్లు దేశానికి దశ దిశ చూపుతాయని ఉద్ఘాటించారు. బీసీ సర్వే మొదలు పెట్టినప్పుడు కొంతమంది అవసరం లేదన్నారని.. ఇప్పుడు దేశవ్యాప్తంగా కులగణన సర్వే నిదర్శనంగా నిలిచిందని నొక్కిచెప్పారు మల్లు భట్టి విక్రమార్క.
గతంలో కుల గణన అవసరం లేదని ప్రధానమంత్రి నరేంద్రమోదీ పార్లమెంట్‌లో చెప్పారని గుర్తుచేశారు. తెలంగాణలో సర్వే జరిగాక దేశవ్యాప్తంగా జరపాలని ప్రధానమంత్రి నరేంద్రమోదీ తెలంగాణ సర్వేను సమర్థించారని ఉద్ఘాటించారు. తెలంగాణ బిల్లుపై గత కొన్ని రోజులుగా కేంద్ర హోం శాఖలో చర్చలో ఉందని తెలిపారు. బీసీ బిల్లును పార్లమెంట్‌లో ఆమోదం పొందేలా తాము మద్దతు కూడపెడుతున్నామని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ ఎంపీలు, ఇండియా కూటమి సభ్యులను కలిసి మద్దతు అడగబోతున్నామని పేర్కొన్నారు మల్లు భట్టి విక్రమార్క. లోక్‌సభ, రాజ్యసభలో అందరినీ కలిసి మద్దతు అడుగుతామని చెప్పారు. సీఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో ఢిల్లీకి బృందంగా వెళ్తున్నామని వెల్లడించారు. బీసీ బిల్లు పార్లమెంట్‌లో ఆమోదం కోసం ఎంపీలను కలిసి మద్దతు కోరుతామని చెప్పుకొచ్చారు. ఇండియా కూటమి, అధికార బీజేపీ ఎంపీలను సైతం కలిసి మద్దతు కోరుతామని అన్నారు. తమకు నమ్మకం ఉందని.. బీసీ బిల్లు ఆమోదం పొందుతుందని మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు.



### బీసీ రిజర్వేషన్లపై న్యాయపరమైన సమస్యలు ఎదుర్కోవడానికి సిద్ధం

బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై న్యాయపరమైన సమస్యలు వస్తే ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉన్నామని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. సచివాలయంలో మీడియాతో ఆయన మాట్లాడారు. కులగణన సర్వే ఆధారంగానే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని నిర్ణయించామన్నారు. "కులగణన అవసరం లేదని భాజపా మొదట మాట్లాడింది. తెలంగాణ ప్రభుత్వం, రాహుల్ గాంధీ ఒత్తిడితో జనగణనలో కులగణన చేరుస్తామని ప్రధాని మోదీ ప్రకటించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లు రాష్ట్రపతి వద్ద పెండింగ్‌లో ఉంది. ఈ బిల్లుకు పార్లమెంట్‌లో అన్ని పార్టీల మద్దతు కూడగట్టే ప్రయత్నం చేస్తాం. కులగణనను క్యాబినెట్‌లో, శాసనసభలో ప్రవేశపెట్టి ఆమోదించాం. అసెంబ్లీలో మద్దతు తెలిపిన పార్టీలు పార్లమెంట్‌లోనూ మద్దతు తెలపాలి. ఆర్డినెన్స్ గవర్నర్ ఆమోదం పొందగానే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై ముందుకెళ్తాం. రాష్ట్ర భాజపా అధ్యక్షుడు రామచందర్‌రావుకు బీసీలంటే చిన్నచూపు ఉన్నట్లుంది. ఆయన పంపిన లీగల్ నోటీసులకు ఎలా సమాధానం చెప్పాలో నాకు తెలుసు. భారత రాష్ట్ర సమితి ప్రజలను మభ్యపెట్టింది. అందరూ అలాగే చేస్తారని ఆ పార్టీ నేతలు అనుకుంటున్నారేమో. కులగణన సర్వేను చాలా పకడ్బందీగా, పారదర్శకంగా చేపట్టాం. అందుకే తెలంగాణను చూసి కేంద్రం కూడా కులగణనను ప్రకటించింది"అని భట్టి అన్నారు.

# అంతా డిజిటల్!

-మొదటిపేజీ తరువాయి

మొదలు పెడితే కూరగాయల దుకాణం వరకు ప్రతి లావాదేవీ కూడా అంతర్జాలం లోనే జరిగిపోతుంది. అరుదుగా మాత్రమే నగదు లావాదేవీలు జరుగుతున్నాయి. మనదేశంలో జూన్ నెలలో 24.3 లక్షల కోట్ల నగదు లావాదేవీలు యూపీఐ ద్వారా జరిగాయి అంటే.. డిజిటల్ చెల్లింపుల వ్యవస్థ ఏ స్థాయిలో పెరిగిందో అర్థం చేసుకోవచ్చు. ఇదే విషయాన్ని అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ వెల్లడించింది. గత ఏడది జూన్ నెలతో పోల్చి చూస్తే ఇది 32 శాతం అధికమని తెలుస్తోంది. "వ్యక్తిగత.. చిన్నచిన్న వ్యాపారులకు డిజిటల్ చెల్లింపు అనేది ఆర్థిక సాధనంగా మారింది. వారి వ్యాపారాలు డిజిటల్ విధానంలోనే సాగుతున్నాయి. ఇవన్నీ కూడా వారి ఆర్థికముఖ చిత్రాన్ని పూర్తిగా మార్చేస్తున్నాయి. చెల్లింపుల విధానం మారడం వల్ల వ్యాపారాలు కూడా ఆర్థికంగా అభివృద్ధి సాధిస్తున్నారని" అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ వెల్లడించింది.మనదేశంలో కోవిడ్ కంటే ముందు డిజిటల్ విధానంలో చెల్లింపులు ఒక స్థాయి వ్యక్తులకు మాత్రమే పరిమితమయ్యేవి. కానీ కోవిడ్ తర్వాత ఒక్కసారిగా పరిస్థితి మారిపోయింది. డిజిటల్ చెల్లింపులు అనేవి అన్ని రంగాలకు విస్తరించాయి. కనీవినీ ఎరుగని రీతిలో చెల్లింపుల స్థాయి పెరిగిపోయింది. అందువల్లే ఈ స్థాయిలో లావాదేవీలు జరుగుతున్నాయి.. ప్రభుత్వం కూడా డిజిటల్ ఆర్థిక అక్షరాస్యతను పెంపొందించడానికి కృషి చేస్తున్న నేపథ్యంలో.. ఆర్థిక లావాదేవీలు మరింత పెరిగిపోతున్నాయి. అందువల్లే ప్రజలు చెల్లింపుల కోసం మరో మాటకు తావు లేకుండా యూపీఐ విధానాన్ని ఎంచుకుంటున్నారు. అయితే ఏడాది వ్యవధిలోనే 32 శాతం డిజిటల్ లావాదేవీలు పెరిగాయంటే.. భవిష్యత్ కాలంలో ఈ శాతం మరింత పెరుగుతుందని ఆర్థిక రంగ నిపుణులు చెబుతున్నారు.ఆర్థికంగా శక్తివంతమైన తొలి మూడు దేశాలలో ఆన్లైన్ లావాదేవీలు అంతంత మాత్రమే సాగుతున్నాయి. ఇప్పటికీ ఆ దేశాలలో కొంతమంది ప్రజలకు ఆన్లైన్ లావాదేవీల మీద అవగాహన లేదు. అవగాహన కల్పించే ప్రయత్నాలను అక్కడ ప్రభుత్వాలు చేయడం లేదు. అక్షరాస్యతపరంగా ఆ మూడు దేశాలు మనకంటే మెరుగ్గానే ఉన్నప్పటికీ ఆర్థిక అక్షరాస్యత విషయంలో మాత్రం వెనుకబడే ఉన్నాయి. ఇప్పటికీ ఆదేశాలలో చెల్లింపులు నగదు ద్వారానే సాగుతున్నాయి.. డిజిటల్ విధానంలో చెల్లింపుల వల్ల ఆర్థిక అక్షరాస్యత మీద అవగాహన ఉంటుంది. మోసాలకు ఆస్కారం ఉండదు. పారదర్శకతకు పెద్దపీట వేయడం వల్ల అవకతవకలకు అవకాశం ఉండదు.



# ఈటెల వర్సెస్ బండి లైట్ తీసుకున్న అధిష్టానం

**హైదరాబాద్ :** తెలంగాణ బీజేపీ లో ఇద్దరు నేతల మధ్య పోరు పార్టీలో ప్రకంపనాలు సృష్టిస్తున్నాయి. కానీ ఈ విషయంలో ఇప్పటికీ పార్టీలో పెద్దలు మాత్రం మౌనం వహిస్తున్నారు. అందుకు కారణాలు ఏమీ ఉంటాయోనని రాజకీయ విశ్లేషకులు తర్జన భర్జన పడుతున్నారు.భారతీయ జనతా పార్టీ కి ఒక స్పష్టమైన వ్యూహం ఉంటుంది. బలమైన అధిష్టానం, కోర్ కమిటీ ఆ పార్టీని ముందుకు నడిపిస్తుంది. అధిష్టానం ఏ విధమైన నిర్ణయం తీసుకున్న కట్టుబడి ఉండే కట్టప్పలకే ఎక్కువ ప్రాధాన్యత ఉంటుంది. పార్టీ అధిష్టానానికి తలొగ్గి నడిచే వారికి, వారి సూచనలు పాటిస్తూ, వారు అనుసరించే వ్యూహంలో భాగంగా తీసుకునే కఠినమైన నిర్ణయాలకు అనుగుణంగా వ్యవహరించాల్సి ఉంటుంది. అలాంటి వారికి ఏ సందర్భంలో ఏ అవకాశం, పదవి ఇవ్వాలని నిర్ణయాలు ఉంటాయి. అవి అర్థం చేసుకొని పార్టీలో నిలదొక్కుకుని నడిచే వారికి మాత్రం సమయం, సందర్భం బట్టి అవకాశం కల్పిస్తారు. వాటిని చక్కగా ఉపయోగించుకునే వారు ఆ పార్టీలో ఉన్నత స్థానానికి ఎదుగుతారనేది నిర్వివాదాంశం.ఒక సామాన్య కార్యకర్త ఏబీవీపీలో పనిచేసి కరీంనగర్ కార్పొరేటర్ గా ఉన్న బండి సంజయ్ కుమార్ ను అధిష్టానం ఎమ్మెల్యేగా పోటీ చేసేందుకు అవకాశం ఇవ్వడం, పరాజయం పాలైన ఆయనకు వెంటనే ఎంపీ గా మరో అవకాశం కల్పించి గెలిపించుకున్నారు. 2023 ఎన్నికలకు ముందు రాష్ట్ర అధ్యక్ష పదవి నుంచి తొలగించిన అధిష్టానం నిర్ణయాన్ని దిక్కరించలేదు. కనీసం ఆ నిర్ణయంపై పల్లెత్తు మాట కూడా మాట్లాడలేదు. అదే ఆయన్ను ఆ ఎన్నికలో పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఓడినా, రెండోసారి ఎంపీ గా పోటీ చేసి గెలిచిన తరువాత కేంద్ర మంత్రిగా నియమించింది. పార్టీ ఒక కార్యకర్తను నాయకునిగా ఎలా తీర్చిదిద్దుతుందో బండి రాజకీయ ప్రస్తానం చూస్తే అవగతమౌతుంది.ఏడుసార్లు బిఆర్ఎస్ ఎమ్మెల్యేగా హుజులారాబాద్ నుంచి ఎన్నికైన ఈటల తెలంగాణ ఉద్యమంలో కేసీఆర్ కు కుడిభుజంగా నడిచి పార్టీని ఆడుకున్న నాయకుడిగా పేరుతెచ్చుకున్నారు. 2014 లో మొదటిసారి రాష్ట్ర కేబినెట్ లో నెంబర్ 2 స్థానంలో ఉన్న ఆయన్ను రెండోసారి ఎన్నికల అనంతరం పొమ్మనలేక పొగపెట్టారు. ముక్కుసూటిగా వ్యవహరించే ఈటల పార్టీలో జరిగే పరిణామాలపై స్పష్టంగా తన అభిప్రాయాలను వ్యక్తం చేయడం ఒక వర్గానికి కంటగింపయ్యారు. కేటీఆర్ ను సీఎం చేయాలనే విషయంలో ఈటల ఒక టీవీ చానెల్ కు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో తన అభిప్రాయాన్ని కుండ బద్దలు కొట్టేశాడు. అదే ఆయనను పార్టీ నుంచి పంపించేందుకు కారణమని పార్టీ శ్రేణులు అభిప్రాయపడ్డారు. కానీ పార్టీ నుంచి బయటికొచ్చిన ఆయన కాంగ్రెస్ లో చేరుతాడని ఊహించారు. కమ్యూనిస్టు భావజాలం గల ఈటల బీజేపీ లో చేరడం, ఆ పార్టీలో ఆశ్చర్యానికి గురిచేశాయి. తదుపరి జరిగిన ఉప ఎన్నికల్లో విజయం సాధించి తన సత్తా చాటుకున్నాడు. ఆ సమయంలో తన వెంట నడిచే అనుచరగణం పూర్తిగా బీజేపీలో చేరడంతో హుజురాబాద్ పరిధిలోని మండలాల్లో బీజేపీకి బలమైన నాయకత్వంతో ముందుకు నడిచింది. కానీ అక్కడ ఇదివరకే పార్టీలో కొనసాగుతున్న సీనియర్ నాయకులకు, ఈటల తో చేరిన నాయకులకు మధ్య మాత్రం సయోధ్య కొరవడింది. దాని ప్రభావం అసెంబ్లీ ఎన్నికలపై ప్రత్యక్షంగా పడింది. రెండు ప్రాంతాల్లో పోటీ చేసి ఓడిన ఈటల తన ఓటమికి కారణాలను తెలుసుకునే సమయంలోనే మల్కాజ్ గిరి ఎన్నికలలో ఎంపీగా పోటీచేసి గెలుపొందారు. కానీ తన రాజకీయ ప్రస్థానానికి వేదికగా నిలిచిన హుజురాబాద్ లో అనుచరులు ఎదుర్కొంటున్న సమస్యలు వారు నేరుగా వచ్చి తెలిపేవరకు తెలుసుకునే ప్రయత్నం చేయలేదు. పార్టీ వ్యవహారాల్లో తలమునకలై ఉన్న సమయంలో సొంత నియోజకవర్గంలో విపరీత పరిణామాలు చోటుచేసుకున్నాయి. పార్టీ అధ్యక్ష పదవి కోసం పోటీలో ముందున్న ఈటల ను కాదని రాంచందర్ రావు ను ఎంపిక చేయడం వెనుక కథ ఏదైనా కుట్ర కోణం దాగుందని భావించారు. ఒకవైపు సొంత నియోజకవర్గంలో తనకు వ్యతిరేకంగా ఒక ప్రచారం జరగడం, మరోవైపు తాను అనుకున్న స్థాయిలో పార్టీ గుర్తించినట్లు ఈటల భావించడంతోనే పరోక్షంగా ఒక నాయకుడిని ఉద్దేశించి ఆయన చేసిన వ్యాఖ్యలు సంచలనం సృష్టించాయి. ఆ మాటలు కేంద్ర మంత్రి బండిని ఉద్దేశించి అన్నారని జరిగిన ప్రచారంతో, ఈ విషయంలో ఎలాంటి వ్యాఖ్యలు చేయవద్దని బండి తన అనుచర గణానికి చెప్పి నట్లు తెలుస్తోంది. అయితే ఈ విషయంలో ఈటల ఆ స్థాయి లో వ్యాఖ్యలు చేయడంపై కూడా అధిష్టానం పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. పార్టీ వ్యవహా రాలను బహిరంగంగా ప్రస్తావించడం బీజేపీ సీరియస్ గా తీసుకుంటుంది. పార్టీలో ఎన్ని వర్గాలున్నా, బయటికి మాత్రం అందరూ సమష్టి గా ముందుకు వెళ్లాలని, ఏ మన స్పర్థలు ఉన్నా అంతర్గతంగా చర్చించుకొని పరిష్కరిం చుకోవాలని పార్టీ సూచిస్తుంది. అయితే వీరిద్దరి ఎపిసోడ్ ను పార్టీ ఏవిధంగా చూస్తుందో, వారు నిర్ణయం తరువాతే తెలుస్తోంది.

## బీసీలను మోసం చేయడమే కాంగ్రెస్ అసలు వైఖరి

-మొదటిపేజీ తరువాయి

బీఆర్ఎస్ పార్టీ అభిప్రాయపడింది. కులగణన నుండి ప్రారంభించి, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకువస్తున్న ఆర్డినెన్స్ వరకు అన్ని స్థాయిల్లోనూ బీసీలను మోసం చేయడమే కాంగ్రెస్ అసలైన లక్ష్యంగా ఉందని విమర్శించింది. బోనాల పండుగ సందర్భంగా మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఇంట్లో అందుబాటులో ఉన్న బీసీ ప్రజాప్రతినిధులతో జరిగిన సమావేశంలో బీసీల పట్ల కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ద్రోహ పూరిత కార్యక్రమాలపైన కేటీఆర్ విస్తృతంగా చర్చించారు. కాంగ్రెస్ పార్టీ కేవలం బీసీలను మోసం చేయాలన్న దురుద్దేశంతోనే స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ల కల్పన అంశంలో, ప్రతి సందర్భంలో చిత్తశుద్ధి లేకుండా వ్యవహరించిందని బీసీ నేతలు ఈ సమావేశంలో అభిప్రాయపడ్డారు. తాము తీసుకువచ్చిన చట్టం ఆమోదం పొందదని తెలిసినా, మరోసారి ఆర్డినెన్స్ పేరుతో కొత్త నాటకానికి కాంగ్రెస్ ప్రభుత్వం పాల్పడుతోందని వారు పేర్కొన్నారు. కులగణన జీవో నుండి గణన ప్రక్రియ వరకు బీసీల సంఖ్యను తగ్గించి చూపడంలో కాంగ్రెస్ దురుద్దేశం స్పష్టంగా కనిపిస్తోందన్నారు. బీసీ డిక్లరేషన్ పేరుతో కాంగ్రెస్ ఇచ్చిన ఒక్క హామీని కూడా అమలు చేయకుండా బీసీలకు తీవ్రమైన అన్యాయం చేస్తుందన్నారు. స్థానిక సంస్థల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలన్న అంశంలో కాంగ్రెస్ పార్టీ మొదటి నుంచి చిత్తశుద్ధి లేకుండా వ్యవహరించిందన్నారు. తాము చేపట్టిన ప్రతీ ప్రక్రియలో ఉన్న లోపాలు, లొసుగులు ముందే తెలిసినా, బీసీలను మోసం చేయాలన్న దురాలోచనతో ఇప్పుడు కోర్టుల పేరుతో, చట్టపరమైన నిబంధనలు చూపిస్తూ తప్పించుకోవడానికి కాంగ్రెస్ రంగం సిద్ధం చేస్తున్నదని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన కులగణన మరింత శాస్త్రీయంగా జరగాలని చెప్పే కాంగ్రెస్ పార్టీ.. అత్యంత లోపభూయిష్టంగా దురుద్దేశపూర్వకంగా నిర్వహించిన కులగణన సర్వేను జాతీయ రోల్ మోడల్‌గా చెప్పడం ద్వారా తెలంగాణ ప్రజలను మోసం చేయడమే కాకుండా, జాతీయ వేదికలపై అబద్ధాలు చెబుతున్నదని నేతలు మండిపడ్డారు. ఒకవైపు 42 శాతం రిజర్వేషన్ల అంశంలో బీసీలను మోసం చేస్తూనే.. బీసీ డిక్లరేషన్ పేరుతో ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా కాంగ్రెస్ సర్కారు అమలు చేయకుండా బీసీలను మభ్యపెడుతుందని బీసీ నేతలు అభిప్రాయపడ్డారు. అంతేకాకుండా, గత బీఆర్ఎస్ ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల కోసం ప్రారంభించిన పథకాలను రద్దు చేసి కొత్త పథకాలు ప్రారంభించకపోవడం ముమ్మాటికీ కాంగ్రెస్ పార్టీ వారికి చేస్తున్న ద్రోహమే అన్నారు.

## వందేభారత్ రైళ్లకు అదనపు స్టాపేజీల గడువు పొడిగింపు

**హైదరాబాద్ సిటీ:** సికింద్రాబాద్– విశాఖపట్నం మధ్య నడుస్తున్న వందేభారత్ రైళ్లకు అదనపు స్టాపేజీల సదుపాయాన్ని మరో ఆరునెలల పాటు పొడిగిస్తున్నట్లు దక్షిణ మధ్య రైల్వే ప్రకటించింది. సికింద్రాబాద్ నుంచి విశాఖపట్నం మధ్య నడిచే 20707/20708 వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లకు ఫిబ్రవరిలో ప్రారంభించిన అదనపు స్టాపేజీ (ఏలూరు) సదుపాయం ఆగస్టులో ముగియనుందని సీపీఆర్వో శ్రీధర్ తెలిపారు.
దీంతో ఆగస్టు 25నుంచి ఏలూరులో, 20833/20834 వందేభారత్ ఎక్స్‌ప్రెస్?లకు ఆగస్టు 2నుంచి సామర్లకోట లో అదనపు స్టాపేజీలు మరో ఆరునెలల పాటు కొనసాగుతాయని ఆయన పేర్కొన్నారు.

## పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో తెలంగాణ అపూర్వ ప్రగతి సాధించింది

-మొదటిపేజీ తరువాయి

తెలంగాణ సాధించిన విజయాన్ని నిన్న పార్లమెంటులో ఆర్థిక శాఖ మంత్రి కూడా నిర్ధారించారని స్పష్టం చేశారు. తలసరి ఆదాయంలో తెలంగాణ దేశంలోని ప్రధాన రాష్ట్రాలలో మూడో స్థానంలో నిలిచిందని ఆర్థిక మంత్రి తెలిపారని హరీశ్‌రావు అన్నారు. ఇది ప్రజల జీవన ప్రమాణాలు, వినియోగ శక్తి పెరుగుదలకు స్పష్టమైన సూచికగా నిలుస్తుందని తెలిపారు. తెలంగాణ ఈ వృద్ధి సాధించేందుకు కేసీఆర్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రధాన కారణాలు అని పేర్కొన్నారు. మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, రైతు బంధు, రైతు బీమా, ఇరిగేషన్ ప్రాజెక్టులు, ఐటీ, ఇండస్ట్రీ పాలసీలు, గ్రామీణ అభివృద్ధి, పట్టణ అభివృద్ధి, ఉద్యోగ కల్పన వంటి అనేక కార్యక్రమాల వల్లే ఈ ఆర్థిక స్థిరత్వం సాధ్యమైందని వివరించారు. ఇది బీఆర్ఎస్ పార్టీకి, కేసీఆర్‌కు ఉన్న విజనరీ పాలనకు నిదర్శనమని అన్నారు. పదేళ్ల కేసీఆర్ పాలనలో రాష్ట్ర ప్రగతి ప్రస్థానానికి ఇది మరో సాక్ష్యమని చెప్పారు.

## రాష్ట్రం నుంచి ఎన్నికైన భాజపా ఎంపీలు రాజీనామా చేయాలి

**హైదరాబాద్:** బీసీలకు 42శాతం రిజర్వేషన్ల పెంపు సాధ్యమేనని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావుపై ఆగ్రహం వ్యక్తం చేశారు."రామచందర్‌రావు మరోసారి తన నిజస్వరూపం బయట పెట్టుకున్నారు. బీసీల రిజర్వేషన్లను 9వ షెడ్యూల్‌లో చేర్చడం అసాధ్యం అంటున్నారు. పొరుగు రాష్ట్రం తమిళనాడులో రిజర్వేషన్లు పెంచారు. రాష్ట్రం నుంచి ఎన్నికైన భాజపా ఎంపీలు రాజీనామా చేయాలి. ఎంపీలు రాజీనామా చేస్తే బీసీ రిజర్వేషన్లు ఎందుకు అమలుకావో చూస్తాం. బీసీ రిజర్వేషన్ల పెంపుపై కేంద్రం వెంటనే నిర్ణయం తీసుకోవాలి. బీసీ వర్గాలకు అన్యాయం జరిగితే చూస్తూ ఊరుకోం" అని పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

## నగర వ్యాప్తంగా భారీ వర్షం..



-మొదటిపేజీ తరువాయి

ట్రాఫిక్ అంతరాయాలు ఏర్పడకుండా, భద్రతా కారణాల దృష్ట్యా ఐటీ ఉద్యోగులు సాధ్యమైనంత వరకు ఇంటి నుంచే పని చేయాలని పోలీసులు సూచించారు. మరోవైపు.. హైదరాబాద్‌కు ఎల్లో అలర్ట్ జారీ చేసింది వాతావరణ శాఖ. ఇవాళ, రేపు భారీ వర్షాలు కురుస్తాయని చెప్పారు. ఆకాశం మేఘావృతమై తేలికపాటి నుంచి మోస్తరు వర్షం లేదా ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం పడుతుందని చెప్పారు. అంతేకాదు.. నగరంలో గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులతో కూడిన తీవ్రమైన వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు.

### ప్రభుత్వం అలర్ట్..

భారీ వర్ష సూచన నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం, జీహెచ్ఎంసీ, పోలీసులు, ఎస్‌డీఆర్ఎఫ్, హైడ్రా అధికారులు అలర్ట్ అయ్యారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు. అదే సమయంలో రోడ్లపై నీళ్లు నిలవకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకునేలా ప్లాన్ చేస్తున్నారు. ప్రజలు ఇబ్బందులకు గురవకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఏవైనా సమస్యలుంటే.. జీహెచ్ఎంసీ హెల్ప్‌లైన్ నెంబర్లకు ఫోన్ చేయాలని ప్రజలకు అధికారులు సూచిస్తున్నారు.

## సంపాదకీయం

# విద్యావకాశాల కల్పనలో వివక్షా?

తెలంగాణలోని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా, తన ప్రత్యేక భౌగోళిక, సాంస్కృతిక వారసత్వంతోపాటు, విద్యా దేవత శ్రీ జ్ఞాన సరస్వతీ దేవి కొలువై ఉన్న పుణ్యభూమి. అయితే, దశాబ్దాలుగా ఈ ప్రాంతం ఉన్నత విద్యావకాశాల విషయంలో తీవ్ర నిర్లక్ష్యాన్ని ఎదుర్కొంటోంది. ఇది కేవలం ఒక ప్రాంతీయ సమస్యగా కాకుండా, సామాజిక న్యాయం, సమగ్రాభివృద్ధి, జ్ఞాన ఆధారిత సమాజ నిర్మాణం, ముఖ్యం గా ఏజెన్సీ ప్రాంతంలోని బడుగు, బలహీన వర్గాలు, ఆదివాసుల ఆత్మగౌరవానికి సంబంధించిన కీలక అంశంగా పరిగణించాలి. ఉన్నత విద్య అందుబాటులో లేకపోవడం వల్ల ఆదిలాబాద్ జిల్లా విద్యార్థులు, ముఖ్యంగా ఆదివాసీ, బిసి, ఎస్‌సి, ఎస్‌టి విద్యార్థులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఉన్నత చదువులకోసం ఇతర జిల్లాలకు, నగరాలకు వెళ్లడం వారి కుటుంబాలపై తీవ్ర ఆర్థికభారాన్ని మోపుతోంది. ప్రయాణ ఖర్చులు, వసతి, ఇతర జీవన వ్యయాలు గ్రామీణ, పేదకుటుంబాలకు పెనుభారంగా మారి, చాలామంది విద్యార్థులు మధ్యలోనే చదువు మానేస్తున్నారు. నిర్మల్ జిల్లా పాలకుల నిర్లక్ష్యం వల్ల, ఉన్నత విద్య బడుగు బలహీన వర్గాలకు అందనంత దూరంలో కనుమరుగవుతోంది. ఇది కేవలం ఆర్థిక భారం మాత్రమే కాదు. ప్రతిభావంతులైన విద్యార్థులు ఇతర విశ్వవిద్యాలయాల్లో చేరడం వల్ల, వారి మేధస్సు, నైపుణ్యాలు స్థానిక అభివృద్ధికి కాకుండా ఇతర ప్రాంతాలకు ఉపయోగపడుతున్నాయి. ఇది జిల్లాకు ఉండాల్సిన మానవ వనరుల సంపదను కోల్పోవడానికి దారితీస్తోంది. ఉన్నత విద్యా సంస్థల లేమి పరిశోధన, ఆవిష్కరణలకు అడ్డుకట్ట వేస్తోంది. స్థానిక సమస్యల పరిష్కారానికి, వనరుల సద్వినియోగానికి అవసరమైన నూతన ఆలోచనలు, సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చెందడం లేదు. ముఖ్యంగా గిరిజన ప్రాంతాల ప్రత్యేకతలు, సంస్కృతి, భాష, జీవన విధానాలపై పరిశోధనలు జరగకపోవడం వల్ల అవి అంతరించిపోయే ప్రమాదం ఉంది. స్థానికంగా ఉన్నత విద్య లేకపోవడం వల్ల స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు తక్కువగా లభిస్తున్నాయి. ఇది నిరుద్యోగానికి, యువతలో అసంతృప్తికి దారితీస్తోంది. ఆదివాసీ, బహుజన యువతకు విద్య ద్వారా లభించాల్సిన అవకాశాలు దూరమవుతున్నాయి. రాష్ట్రంలోనే కొన్నిప్రాంతాలు విద్యాపరంగా అభివృద్ధి చెందుతుండగా, ఆదిలాబాద్ వంటి జిల్లాలు వెనుకబడిపోవడం ప్రాంతీయ అసమానతలను పెంచుతోంది. ఇది బడుగు బలహీన వర్గాల ఆత్మగౌరవానికి భంగం కలిగిస్తోంది. ఒక విశ్వవిద్యాలయం కేవలం విద్యను అందించే కేంద్రం మాత్రమే కాదు. అది జ్ఞాన ఉత్పత్తి కేంద్రంబీ పరిశోధనలు, కొత్త ఆలోచనల ద్వారా జ్ఞానాన్ని ఉత్పత్తి చేస్తుంది. ఆధునిక అవసరాలకు తగిన నైపుణ్యాలను విద్యార్థులకు అందిస్తుంది. ఇది ప్రాంతీయ అభివృద్ధికి ఊతమిస్తుందిబీ స్థానిక ఆర్థిక వ్యవస్థను ప్రోత్సహిస్తుంది, ఉద్యోగాలను సృష్టిస్తుంది. ముఖ్యంగా గిరిజన యువతకు స్థానికంగా నైపుణ్యాలను పెంపొందించుకునే అవకాశం కల్పిస్తుంది. విశ్వవిద్యాలయం సామాజిక చైతన్యాన్ని పెంచుతుందిబీ చర్చలు, మేధోమథనంద్వారా సామాజిక చైతన్యాన్ని పెంపొందిస్తుంది. ఇది సాంస్కృతిక వారసత్వాన్ని పరిరక్షిస్తుందిబీ స్థానిక గిరిజన కళలు, సంస్కృతి, భాష, చరిత్రపై పరిశోధనలు చేసి వాటిని పరిరక్షిస్తుంది. ఇది వారి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటుతుంది. గిరిజన విద్యార్థులు తమ సొంత సంస్కృతి, చరిత్రను అధ్యయనం చేయడానికి, దానిని భవిష్యత్ తరాలకు అందించడానికి ఈ విశ్వవిద్యాలయం ఒక వేదిక అవుతుంది. ఆదిలాబాద్ జిల్లాకు విశ్వవిద్యాలయం అనే డిమాండ్ నేటిది కాదు, దశాబ్దాలుగా ఇది ఒక ఆకాంక్షగా కొనసాగుతోంది. 2009లో అప్పటి ముఖ్యమంత్రి వై.ఎస్. రాజశేఖర రెడ్డి నిర్మల్ పీజీ కళాశాలను శ్రీజ్ఞాన సరస్వతీ విశ్వవిద్యాలయంగా ఉన్నతీకరించడానికి నిధులు మంజూరు చేయడం ఒక చారిత్రాత్మక నిర్ణయం. అయితే, దురదృష్టవశాత్తు, ఆయన అకాల మరణం, తదనంతర స్వార్థ రాజకీయాలు ఈ ఆశలను అడియాశలు చేశాయి. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత, ఈ డిమాండ్ మళ్లీ తెరపైకి వచ్చింది. అయితే, స్థానిక నాయకుల ఒత్తిడితో స్థలం మార్చడం, ఆపై యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యుజిసి) నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించడం వల్ల ప్రతిపాదన వెనక్కి పంపబడింది. ఇది కేవలం నిర్లక్ష్యం మాత్రమే కాదు, స్థానిక ప్రజల ఆకాంక్షలను రాజకీయ ప్రయోజనాలకు వాడుకోవడం. పదేళ్లకాలంలో రాష్ట్రంలో కొత్త జిల్లాలు ఏర్పడినా, ఒక్క ప్రభుత్వ విశ్వవిద్యాలయం కూడా ఏర్పాటు కాకపోవడం ప్రభుత్వాల చిత్తశుద్ధిని ప్రశ్నార్థకం చేస్తోంది. ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆదిలాబాద్ జిల్లా పర్యటనల్లో విశ్వవిద్యాలయం ఏర్పాటు చేస్తామని హామీ ఇవ్వడం, ఉపముఖ్యమంత్రి భట్టీ విక్రమార్క, అధికారులకు ఆదేశాలు జారీచేయడం ఆశలు రేకెత్తించాయి. అయితే, ఖమ్మం లో మైనింగ్ కళాశాలను విశ్వవిద్యాలయంగా ఉన్నతీకరించే ప్రక్రియ వేగంగా జరుగుతుండగా, ఆదిలాబాద్ విషయంలో జాప్యం జరగడం జిల్లాపట్ల కొనసాగుతున్న వివక్షను, బహుజనుల అభివృద్ధిని అడ్డుకుంటున్న పాలకుల వైఖరిని స్పష్టం చేస్తోంది. నిర్మల్ పట్టణంలోని ప్రస్తుత పిజి కళాశాల భవనాలు, 25 ఎకరాల అందుబాటులో ఉన్న స్థలం నూతన విశ్వవిద్యాలయానికి అనుకూలమైన ప్రదేశం. ఇది మౌలిక సదుపాయాల కల్పనకు తక్కువ సమయం, వ్యయం తీసుకుంటుంది. శ్రీ జ్ఞాన సరస్వతీ విశ్వవిద్యాలయం కేవలం ఒక విద్యా సంస్థ కాదు, అది ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ప్రజల, ముఖ్యంగా గిరిజనుల, బడుగు బలహీనవర్గాల ఆత్మగౌరవానికి, భవిష్యత్తుకు ప్రతీక. ఈ ప్రాంత ప్రజల దశాబ్దాల ఆకాంక్షను నెరవేర్చడానికి ప్రభుత్వం తక్షణమే స్పందించాలి. లేనిపక్షంలో శ్రీజ్ఞాన సరస్వతీ విశ్వవిద్యాలయ సాధన సమితి ఆధ్వర్యంలో విద్యార్థులు, నిరుద్యోగులు, మేధావులు, ఉద్యోగులు, విపక్ష నాయకులతో కలిసి జిల్లావ్యాప్తంగా ఉద్యమాన్ని తీవ్రతరం చేయడం అనివార్యం. గిరిజనుల ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటే విధంగా ఈ ఉద్యమం సాగుతుంది. మంజూరు జరిగి, నిధులు విడుదలై, పనులు ప్రారంభమై, విశ్వవిద్యాలయం ఏర్పడే వరకు ఈ పోరాటం కొనసాగుతుంది. ఈ పోరాటం ద్వారా, ఆదిలాబాద్ జిల్లా ప్రజలు తమ భవిష్యత్తును తామే రాసుకోవడానికి, జ్ఞాన ఆధారిత సమాజ నిర్మాణంలో, ఆదివాసీల, బహుజనుల అభివృద్ధిలో భాగస్వామ్యం కావడానికి సంకల్పించారు. ప్రభుత్వం ఈ ఆకాంక్షను గుర్తించి తక్షణమే చర్యలు తీసుకుంటుందా, లేక ఈ ఉద్యమం మరింత తీవ్రరూపం దాలుస్తుందా అనేది కాలమే నిర్ణయిస్తుంది.

# గత తరాల తీపి గుర్తులు రేడియో

ఒకనాడు రేడియో అనేది గోడకు వేలాడే గడియారంలా ప్రతి ఇంట్లో తప్పనిసరిగా ఉండేది. అది కేవలం ఓ సమాచార సాధనం కాదు... అది ప్రతి ఇంటికి ఓ సభ్యుడు, ప్రతి మనసుకు ఓ మిత్రుడు, ప్రతి ఉదయానికి ఓ ఆరాధన. రేడియో అంటే ఓ గొంతు మాత్రమే కాదు – అది ఓ ఊపిరి, ఓ అనుబంధం. పల్లె నుంచి పట్టణం దాకా, బాల్యం నుంచి వృద్ధాప్యం వరకు, ప్రతి వయస్సు వారికీ రేడియో ఒక్క అనుభూతి. ఆ అనుభూతిని మాటల్లో తేలికగా చెప్పలేం. అది ఒక తేట గీతంలా గుండె గదుల్లోనూ, నొప్పి నిండిన నిశ్శబ్దాల్లోనూ హత్తుకుంటూ ఉంటుంది. తెల్లవారిన వెంటనే ' ఆకాశవాణి" అనే శబ్దంతో ప్రారంభమయ్యే రేడియో స్వరం %–% అది వినగానే మస్తిష్కం తేలిక పడేది. మునుపటి రోజుల్లో ఆ శబ్దం వినగానే ఇంటిలో ఉన్న వారంతా ఒక ప్రశాంత వాతావరణంలో తమ నిత్య పనులు ప్రారంభించేవారు. విందు వినోదాల వేదికగా, విజ్ఞాన వికాస మార్గంగా, ఆధ్యాత్మిక శాంతి సంకేతంగా ఈ మాధ్యమం ఆవిర్భవించింది. ప్రతి రోజు ఉదయం ఆరున్నర గంటల సమయంలో ప్రసారమయ్యే "సుప్రభాతం", "భక్తి రసార్చన", "వేద పారాయణం", "తిరుమల దర్శనం" వంటి కార్యక్రమాలు భక్తి భావంతో సజీవంగా మారేవి. ఆ స్వరాల తాకిడితో ఇంటి వాతావరణం పరిశుభ్ర మయిన అనుభూతి. పల్లె వాడల్లో , నగర వీధుల్లో ఆ స్వరాల పరిమళం వినిపించేది. ఉదయం "చక్కని మంచి మాట" అనే కార్యక్రమం ప్రసారమయ్యేది. మనోధైర్యం, జీవన సత్యాలు, నైతిక విలువల్ని స్పృశించే ఆ స్వల్ప ప్రసంగాలు గుండెకు ఓ వెలుగు. ఒక్కొక్క మాట ఒక్కొక్క జీవన సూక్తిలా మారేది. ఆ తరువాత "ఉదయ వాణి" అనే ముఖ్యమైన కార్యక్రమం – ఇందులో వార్తలు, రైతుల సమాచారం, మార్కెట్ ధరలు, ఆరోగ్య సలహాలు, జానపద గీతాలు, ప్రజలకు ఉపయోగపడే అంశాలు వినిపించేవి. దీనివల్ల ప్రభుత్వం చెప్పేది నేరుగా ప్రజల చెవుల్లోకి వెళ్లేది. ఇది నిజంగా ప్రజాస్వామ్యాన్ని బలపరిచే శ్రవణ వేదిక. ఆదివారం ఉదయాలు మరింత ప్రత్యేకమైనవి. "వినోద వీణ", "ఆనంద సందేశం", "అనురాగ గీతాలు", "జానపద పరిమళం", "భక్తి మంజరి", "ఆరోగ్య భారత్" వంటి కార్యక్రమాలు కుటుంబ సమేతంగా విందులా వినేలా చేసేవి. రేడియో చుట్టూ కూర్చుని తిండి తింటూ వినడం ఒక పండుగ అనుభూతి. ముఖ్యంగా "ఆనంద సందేశం" కార్యక్రమంలో ప్రముఖులు తమ సందేశాలను అందిస్తూ, పాటల ఎంపికతో శ్రోతల హృదయాలను అలరించేది. సాయంత్రాలు, రాత్రిళ్లకు "చిత్ర లహరి", "సినిమా గాసిప్", "వినోదాల వనమాలి", "సంగీత సరితా", "రసరంజని" వంటివి సంగీత ప్రియులకు ఊహకు అందని ఆనందాన్ని ఇచ్చేవి. పాటల మధ్య వ్యాఖ్యాత గళం వినడం కూడా పాటలకంటే మించి మధురంగా అనిపించేది."సంగీత సరితా" అనే కార్యక్రమం ద్వారా శాస్త్రీయ సంగీతానికి అను బంధంగా రాగాలు, తాళాలు, కళాకారుల పరిచయాలు విని పించేవి. "హరిదాసుల పద్యాలాపన", "భగవద్గీత ప్రవచనా లు", "వేదార్థ సందేశం" వంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు తెల్లవారుఝామున మనసును చల్లార్చేవి. అంతే కాదు, "పల్లె బాట" అనే గ్రామీణ అభివృద్ధి కార్యక్రమం పల్లె ప్రజల సమస్యలు, పథకాలు, పరిష్కారాలను పరిచయం చేస్తూ, గ్రామ జీవితానికి ఓ భాష్యం లాగా వినిపించేది. వ్యవసాయం, నీటి నిర్వహణ, పేదరిక నిర్మూలన, పాడి పంటలు, బావ గారి కబుర్లు వంటి అంశాలను గ్రామీణ శ్రోతలకు చేరువ చేసింది.బాలానందం చిన్నారులకు కథలు, పద్యాలు, శ్లోకాలు, పాటల ద్వారా విజ్ఞానం అందించేది. చిన్నారుల గొంతుకలలో వచ్చే పద్యాలాపనలు మన గుండె తంతులను తాకేవి. "యువ వాణి" వయోజన యువతకు ఉపాధి అవకాశాలు, విద్యా విశేషాలు, జీవిత మార్గదర్శకాలను అందించేది. "ప్రశ్నోత్తర ప్రాంగణం" విద్యార్థుల చక్కటి ప్ర యోజనాల కోసం రూపొం దించ బడిన గొప్ప కార్యక్రమం. రాత్రిళ్ళకు "నలుగురితో కలసి" అనే ప్రజా సంబంధ కార్యక్ర్మం ప్రసారమయ్యేది. ప్రజల ఫోన్లు స్వీకరించి, అధికారుల సమక్షంలో వారి సమస్యలు చర్చించేవారు. ఇది ప్రజల సమ స్యలు నేరుగా ప్రభుత్వానికి వినిపించే వేదికగా నిలిచింది. రేడియో నాటకాలు అంటే వినిపించే పాత్రల గొంతులనే కాక, మన ఊహాశక్తిని శ్రద్ధగా కదిలించే అనుభూతి. "పరమార్థ గురువు", "విచిత్ర వివాహం", "నవరసాల పల్లకీ", "కనకదుర్గ కథలు", "తెరపైకి మళ్లిన భూతం" వంటి శబ్ద నాటకాలు ఊహకు రెక్కలుగా మారి వినిపించేవి. ట్యూనింగ్ చేయడం, యాంటెన్నా తిప్పడం, రేడియో ట్యూబులు వేడెక్కినవా చూడడం, స్పీకర్ నుంచి వచ్చే ఓ స్వరం కోసం పరితపించడం – ఇవన్నీ ఒక తరం అనుభవించిన మధుర క్షణాలు. పల్లెలో తపాలా కార్యాలయం వద్ద, పంచాయతీ కార్యాలయం ఎదురుగా పెద్ద స్పీకర్ల ద్వారా ప్రసారాలు వినిపించేవి. అక్కడే ప్రజలు కూర్చుని వార్తలు వింటూ రాజకీయ చర్చలు జరుపుకునే వేదికగా మలుచుకునే వారు. టీ హొటల్స్ దగ్గర "ఆకాశవాణి వార్తలు" వినిపించేవి – అదే చర్చలకు కేంద్ర బిందువు. ఆకాశవాణి అనేది ఒక సాధారణ ప్రసార సంస్థ కాదు. అది సంస్కృతి ప్రసారిణి. అది తల్లి వాక్యం, తండ్రి ఆదేశం, స్నేహితుడి సరదా మాట, గురువు సందేశం అన్నీ కలిసిన గొంతుక. మన బాల్యాన్ని, కుటుంబాన్ని, సమాజాన్ని శ్రవణ పరంగా మలచిన అపురూప ఆణిముత్యం. ఈ డిజిటల్ యుగంలో పాడ్‌కాస్ట్‌లు, ఓటీపీ లు వచ్చినా – " ఆకాశవాణి" అన్న వాక్యం వినిపించగానే గుండె కొట్టుకునే స్పందన ఇప్పటికీ ఉంటుంది. ఆ గళం వెనక ఉన్న నిబద్ధత, ఆ కార్యక్రమాల వెనక ఉన్న సామూహిక బాధ్యత, ఆ పాటల వెనక ఉన్న భావోద్వేగాలు – ఇవన్నీ కలిస్తే రేడియో అనుభవం దైవికంగా మారుతుంది. ఓ గళం కూడా మన జీవితాలను మార్చగలదని, ఓ శబ్ద తరంగం కూడా సమాజాన్ని స్పృశించగలదని ...గత తరం, నేటి తరాలకు చెబుతుండాలి. ఆకాశవాణి గళం – అది వినిపించిన ప్రతీసారి మన హృదయాల అలలపై తృప్తి గీతంలా ఊసులేస్తుంది. ఈ గళానికి, ఈ అనుబంధానికి, ఈ జ్ఞాపకానికి మన హృదయ పూర్వక కృతజ్ఞతలు.




# భారత మజ్దూర్ సంఘ్ వ్యవస్థాపకం దేశీయ కార్మిక శక్తి సంఘటితం

జూలై 23వ తేదీ భారత కార్మిక ఉద్యమ చరిత్రలో ఒక మైలురాయి. ఈ రోజే 1955లో ఢిల్లీలో డాక్టర్ దత్తోపంత్ ఠేంగడీ ఆధ్వర్యంలో భారత మజ్దూర్ సంఘ్ స్థాపించ బడింది. సంఘం స్థాపనకు ప్రధాన ప్రేరకులు దత్తోపంత్ ఠేంగడి. ఆయన ఒక గొప్ప తత్త్వవేత్త, సంఘ్ సిద్ధాంత వేత్త మాత్రమే కాక, దేశ భవిష్యత్తును కార్మికుల ద్వారా మలిచేందుకు కృషి చేసిన దార్శనికుడు. ఆయన నేతృత్వంలో జూలై 23, 1955న భోపాల్‌లో భారత మజ్దూర్ సంఘ్ కు శ్రీకారం చుట్ట బడింది. ఇది దేశీయ ఆర్థిక వ్యవస్థ, స్వదేశీ పరిశ్రమల ఎదుగుదలకు కేంద్ర బిందువుగా రూపుదిద్దుకుంది. స్వతంత్ర భారతంలో కార్మిక ఉద్యమాలు ఎక్కువగా కమ్యూనిస్టు భావజాలం ఆధారంగా కొనసాగుతున్న నేపథ్యంలో, పూర్తిగా భిన్నమైన దృక్కోణంతో – దేశభక్తి, ధర్మపరమైన శ్రామిక న్యాయ బద్ధత, ఆధ్యాత్మికతతో కూడిన దిశానిర్దేశం చేయడమే లక్ష్యంగా స్థాపించ బడింది. హిందూ ధార్మిక పంథాలకు లోనైన సామాజిక దృక్కోణంతో కూడిన బీఎంఎస్ ఒక ప్రత్యామ్నాయ కార్మిక ఉద్యమంగా ప్రారంభమైంది. డాక్టర్ ఠేంగడీ, బీజేపీ, ఆరెస్సెస్ సంస్థాగత అనుబంధంతో ఉన్నప్పటికీ, బీఎంఎస్‌ను రాజకీయాలకు అతీతంగా, స్వతంత్రంగా నడిపించాడు. బీఎంఎస్ కేవలం పారిశ్రామిక కార్మికులకే కాదు, వ్యవసాయ కూలీలు, అంగన్ వాడీ కార్యకర్తలు, గిరిజన శ్రామికులు, నిరుద్యోగ యువత, అసంఘటిత రంగ ఉద్యోగులు, ప్రభుత్వం మరియు ప్రైవేటు రంగాల కార్మికుల వరకు విస్తరించిన ఒక సమగ్ర శ్రామిక వేదికగా ఎదిగింది. ఇది ఏ రాజకీయ పార్టీకీ అనుబంధంగా లేదు. ఇది రాజకీయాలకు దూరంగా ఉంటూ, స్వేచ్ఛతో పని చేసే అతిపెద్ద స్వతంత్ర కార్మిక సంఘంగా గుర్తింపు పొందింది. అనేక సందర్భాల్లో నియంత్రిత సంస్కరణలు, మోదీ ప్రభుత్వ కార్మిక కోడ్ బిల్లులపై విమర్శలు, కార్మిక హక్కుల పరిరక్షణలో పోరాట ధోరణి – బి ఎం ఎస్ కార్యకలాపాల్లో స్పష్టంగా కనిపిస్తుంది. ఉద్యోగ భద్రత, కనీస వేతనం, మహిళా కార్మికుల రక్షణ, అసంఘటిత రంగ అభివృద్ధి తదితర అంశాలలో ఈ సంఘం సుదీర్ఘ కాలంగా పోరాడుతోంది. దేశవ్యాప్తంగా ఒకటిన్నర కోట్ల పైగా సభ్యత్వం కలిగి ఉన్న సంఘం – వ్యవసాయ కార్మికులు, ఆటో, ట్రాన్స్‌పోర్ట్, మైనింగ్, ఫ్యాక్టరీలు, ప్రభుత్వ ఉద్యోగులు, నిర్మాణ రంగ కార్మికులు వంటి అనేక వర్గాలలో శ్రామికుల ఆకాంక్షలకు ప్రతినిధిగా నిలుస్తోంది. భారత మజ్దూర్ సంఘ్ వ్యాపకత గణాంక పరంగా పరిశీలిస్తే, 2024 నాటికి ఇది 1.71 కోట్ల మంది సభ్యులతో దేశంలోనే అతిపెద్ద కార్మిక




సంఘంగా నిలిచింది. ఇది దేశం లోని అన్ని రాష్ట్రాల్లో విస్తరించి, పదివేలకు పైగా యూనియన్లను కలిగి ఉంది. నేషనల్ ట్రేడ్ యూనియన్ ఇంటర్ ఫెడరేషన్‌లో ఇది అనుబంధ సభ్య సంఘంగా ఉన్నప్పటికీ, అంతర్జాతీయ కార్మిక సంఘటితాలుగా పేరుగాంచిన వామపక్ష ప్రభావిత సంఘాల కన్నా భిన్నమైన మార్గాన్ని అనుసరించింది. స్వదేశీ ఆర్థిక దృక్కోణం, శ్రామికుడికి మానవ గౌరవం, కుటుంబ విలువలు, ఆధ్యాత్మికత మీద ఆధారపడిన సంఘర్షణాత్మక కార్యక్రమాలు బీఎంఎస్ ప్రత్యేకతగా నిలిచాయి.బీఎంఎస్ కార్యకలాపాల పూర్వాపరాలు విశ్లేషిస్తే, ఇది 1970లలో ఎమర్జెన్సీ సమయం లో వ్యతిరేక స్వరంగా నిలబడిన ఘట్టం ముఖ్యమైనది. కార్మిక హక్కులను కాదని పెట్టే ప్రభుత్వ విధానాలపై నిరంతరం పోరాట ధోరణితో స్పందించింది. 1991 తర్వాత నూతన ఆర్థిక విధానాలపై తీవ్రంగా విమర్శలు చేసింది. లైబరలైజేషన్, ప్రైవటైజేషన్, గ్లోబలైజేషన్ అనే ఎల్ పి జి విధానాలు దేశీయ పరిశ్రమలను నాశనం చేస్తున్నాయని, అసంఘటిత రంగాల ఉద్యోగులను అసురక్షిత స్థితి లోకి నెట్టుతున్నాయని బీఎంఎస్ స్పష్టంగా నిరసన తెలియ జేసింది. అప్పటి నుండి నేటి వరకు కార్మికుల ప్రయోజనాల పరిరక్షణకు ప్రభుత్వాలతో చర్చలు జరిపే, అప్పుడప్పుడు ఆందోళనలకు దిగే బీఎంఎస్ తన ప్రజాస్వామిక పోరాట పద్ధతిని నిరంతరంగా ప్రదర్శిస్తోంది. డాక్టర్ దత్తోపంత్ ఠేంగడీ రచనలు, ఆలోచనలు, 'శ్రామిక సమాజ్' సిద్ధాంతం ఆధారంగా బీఎంఎస్ మౌలిక సిద్ధాంతాలు ఏర్పడ్డాయి. ఆయన చెప్పిన 'రాష్ట్రాధిష్టిత ఉద్యమం కాదు – సమాజాధిష్టిత ఉద్యమం కావాలి' అనే వాఖ్యానికి అనుగుణంగా బీఎంఎస్ కార్యాచరణ సాగింది. కార్మికుడికి కేవలం జీతం, ఉద్యోగ భద్రత కల్పించడమే కాదు %–% అతడి ఆత్మ గౌరవాన్ని, కుటుంబ స్థిరతను, సామాజిక విలువలను కాపాడటం కూడా ముఖ్యమన్నది బీఎంఎస్ సిద్ధాంతం. బీఎంఎస్ కార్యచరణలో భాగంగా కార్మికులకు అవగాహన శిబిరాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, సామాజిక సేవా కార్యక్రమాలు, న్యాయ సహాయం వంటి అనేక రంగాల్లో విస్తరించిన సేవలు అందిస్తున్నది. ప్రతి సంవత్సరం జూలై 23న నిర్వహించే వ్యవస్థాపక దినోత్సవం ద్వారా బీఎంఎస్ తన చరిత్రను స్మరించుకుంటూ, సంస్థ స్థాపకుని త్యాగాలను గుర్తు చేసుకుంటూ శ్రామిక శక్తికి నూతన ఉత్సాహాన్ని పంచుతుంది. ఆ రోజు దేశ వ్యాప్తంగా కార్యాలయాల్లో పతాక ఆవిష్కరణ, శ్రద్ధాంజలి సభలు, ఉపన్యాసాలు, ప్రదర్శనలు నిర్వహిస్తారు. ఇది కేవలం ఒక సంఘటనా కార్యక్రమం మాత్రమే కాకుండా శ్రామిక చైతన్యానికి నూతన సంకేతంగా మారింది. బీఎంఎస్ కేవలం గత ఘట్టాలను గర్వంగా చెప్పుకునే ఉద్యమంగా కాదు – ప్రస్తుతం పెరుగుతున్న కార్మిక విపత్తులను గమనించి, నిరంతరం స్పందించే ఒక శక్తివంతమైన శ్రామిక వేదిక. నూతన కార్మిక కోడ్ చట్టాలు, ఇ ఎస్ ఐ, ఇ పి ఎఫ్, ఉచిత ఆరోగ్య సేవలు, కనీస వేతనాలు, పింఛన్ విధానాల మార్పుల్లో బీఎంఎస్ జోక్యం ప్రత్యేకంగా నిలిచింది. కార్మికుల పక్షాన నిఖార్సయిన వాదనలు చేస్తూ, ప్రభుత్వాలను ఒప్పించి అనేక రకాల ప్రయోజనాలు సాధించింది. ఈ నేపథ్యంలో బీఎంఎస్ స్థాపన దినోత్సవం అంటే కేవలం ఒక జ్ఞాపకార్థ దినమే కాదు – అది శ్రమ జీవుల గౌరవానికి, సమాజ నిర్మాణానికి, శ్రామికుల హక్కుల పరిరక్షణకు అంకితమైన ఉద్యమ ఆవిర్భావ దినం. శ్రమించే వాడు సృష్టికర్త అనే తత్త్వంతో దేశాభివృద్ధికి దోహదపడే ప్రతి కార్మికుని శక్తిని మేల్కొలిపే శక్తిగా బీఎంఎస్ ఉద్యమం నిలుస్తోంది. ఇది నిజంగా శ్రామిక సమాజానికి ఒక సాంస్కృతిక ప్రేరణా శక్తిగా మారిన సంఘటిత పథం.

సూర్య తెలుగు దినపత్రిక
బుధవారం 23 జూలై 2025

# నేడు వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా విద్యాసంస్థల బంద్ ను జయప్రదం చేయండి






**అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థిసమాఖ్య(ఏఐఎఫ్డిఎస్)రాష్ట్ర సహాయకార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్**

**బెల్లంపల్లి,జూలై 22(సూర్యరేఖ)** బెల్లంపల్లి పట్టణంలో జరిగిన అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య ఏఐఎఫ్డీఎస్ ముఖ్య నాయకుల సమావేశంలో రాష్ట్ర సహాయ కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలు,జూనియర్ కళాశాలల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని,ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజుల దోపిడిని అరికట్టాలని రాష్ట్రంలో విద్యాశాఖకు ప్రత్యేక మంత్రిని నియమించాలని డిమాండ్ చేశారు.ఈ మేరకు ఈనెల 23న తేదీన వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలు జూనియర్ కళాశాలల బంద్ ను నిర్వహిస్తున్నామని కొన్ని డిమాండ్లను ప్రభుత్వం ముందు ఉంచుతున్నామని తెలిపారు. ముఖ్యంగా ప్రయివేటు,కార్పొరేటు విద్యా సంస్థల్లో ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలని విద్యాశాఖ మంత్రిని తక్షణమే నియమించాలని ఖాళీగా ఉన్న టీచర్,ఎంఈఓ,డీఈవో పోస్టులను భర్తీ చేయాలని ఇంటర్ కళాశాలలో మధ్యాహ్న బోజన పథకాన్ని అమలు చేయాలని తెలిపారు. పెండింగ్ స్కాలర్ షిప్,లను విడుదల చేయాలని అన్ని ప్రభుత్వ విద్యాసంస్థలకు మౌలిక సదుపాయాలు కల్పించి నిధులు కేటాయించాలని బెస్ట్ అవైలబుల్ స్కీమ్ బకాయిలు విడుదల చేయాలని,విద్యార్థులకు ఆర్టీసీలో ఉచిత బస్ పాస్ లు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఎన్ఈపి 2020 తెలంగాణలో అమలు చేయకుండా అసెంబ్లీలో తీర్మానం చేయాలని గురుకులంలో నాణ్యమైన విద్యతోపాటు నాణ్యమైన భోజనాన్ని అందించాలని కాస్మోటిక్ ఛార్జీలను పెంచాలని,వ్యాపారంగా మారుస్తూ లక్షలాది రూపాయలు ఫీజుల రూపంలో తీసుకుంటున్న కార్పొరేట్ విద్యా సంస్థల గుర్తింపును రద్దు చేయాలని,రాష్ట్రవ్యాప్తంగా నెలకొన్న విద్యారంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ నెల 23న తలపెట్టిన విద్యాసంస్థల బంద్ కు ప్రతి ఒక్కరు సహకరించాలని,బంద్ ను విజయవంతం చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో శేఖర్ నరేష్, శ్రావణ్ శివ ఆకాష్ సతీష్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# రాజాసింగ్ రాజీనామా ఆమోదిస్తే బీజేపీ ఒక స్తానం కోల్పోయినట్టేనా..?

**వారసత్వం లబ్ది కోసం ఈటెలను,రాజాసింగ్ ను బలి చేస్తున్నారా.!**




**నాంపల్లి,హైద్రాబాద్,జూలై 22 (సూర్యరేఖ)** భారతీయ జనతా పార్టీ సింబల్ పైన ఎమ్మెల్యేగా గెలిచిన రాజాసింగ్ పై అనర్హత వేటు వేయాలని కోరుతూ స్పీకర్ కు లేఖ రాసేందుకు పార్టీ నిర్ణయించినట్లు తెలుస్తోంది.ఇదే సమయంలో రాజాసింగ్ శివసేనలో చేరుతారంటూ పెద్ద ఎత్తున ప్రచారం సాగుతోంది.బీజేపీ అధిష్టానం రాజాసింగ్ రాజీనామాను ఆమోదిస్తూ నిర్ణయం తీసుకుంటే బీజేపీ ఒక స్తానం కోల్పోయినట్టేనని స్థానికకాగా చర్చ సాగుతుంది.కొత్తగా చేరే పార్టీతో పాటుగా గోషామహల్ కు ఉప ఎన్నిక అంశంపైన రాజాసింగ్ తేల్చి చెప్పారు.బీజేపీ నుంచి బయటకు వచ్చిన రాజాసింగ్ రాజకీయ భవిష్యత్ ఏంటి..!గోషామహల్ బాధ్యతలను రాజాసింగ్ స్థానంలో మాధవీలతకు ఇస్తారనే ప్రచారం జోరుగా సాగుతోంది.ఈ సమయంలో రాజాసింగ్ స్పష్టత ఇచ్చారు.తాను ఏ పార్టీలో చేరే అంశంపైన ఎలాంటి నిర్ణయం తీసుకోలేదన్నారు. తన ఎమ్మెల్యే పదవిపైన బీజేపీ నాయకత్వానిదే తుది నిర్ణయమని తేల్చి చెప్పారు. ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయమని బీజేపీ అధిష్టానం సూచిస్తే తాను సిద్ధంగా ఉన్నానని స్పష్టం చేసారు.తాను చివరి శ్వాస వరకు హిందూత్వం కోసం పోరాటం చేస్తానని తేల్చి చెప్పారు.బీజేపీ అధినాయకత్వం పైన తనకు ఎలాంటి వ్యతిరేక భావం లేదని చెప్పుకొచ్చారు. కొందరు నాయకులు పనిగట్టుకుని పార్టీని చీల్చే కుట్రలు చేస్తున్నారని, అటు ఈటెల రాజేందర్ పై,ఇటు రాజాసింగ్ పై విషం చిమ్ముతున్నారని ప్రజల ఓట్లు వారి కుటుంభం సొత్తు కాదని,వారసత్వ రాజకీయాలకోసం ఇతర నాయకులను బాలి చెయ్యాలని చూడటం సహించేది లేదని స్థానిక నాయకులు కార్యకర్తలు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు.కేంద్ర నాయకత్వం అన్ని విషయాలు గమనిస్తుంది,పిల్లి కళ్ళు మూసుకొని పలు తాగుతూ తనను ఎవరు చూడడం లేదని అనుకున్నట్టుగా తెలంగాణాలో పదవులు అనుభవిస్తున్న నాయకులు కొందరు వ్యవహరిస్తున్నట్టు ముఖ్యనాయకు అనుకుంటున్నారు ప్రచారం సాగుతుంది.వీరి విషయంలో కేంద్ర నాయకత్వం ఏ నిర్ణయం తీసుకుంటుందో వేచి చూడాలి మరి..

# శరవేగంగా కొనసాగుతున్న ఉప్పల్ కురుమ సంఘం పనులు




**పనులు పరిశీలించిన కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి**

**ఉప్పల్,జూలై 22(సూర్యరేఖ)** ఉప్పల్ లోని భారత్ నగర్ లో రూ.30 లక్షలతో చేపడుతున్న ఉప్పల్ కురుమ సంఘం రెండవ అంతస్తు భవన నిర్మాణ పనులు వేగంగా సాగుతున్నాయి.ఉప్పల్ కార్పొరేటర్ మందముల రజితరెడ్డి,పరమేశ్వర్ రెడ్డి,లు మంగళవారం పనులను ఉప్పల్ కురుమసంఘం నాయకులతో కలిసి పరిశీలించారు.పనులను సకాలంలో పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో వెలుగుట్ట చైర్మన్ జన్ని రఘు కురుమ, అధ్యక్షులు చిందం వెంకటేష్ కురుమ వర్కింగ్ ప్రెసిడెంట్ బర్ల కృష్ణ కురుమ,బట్కిరి దాను సాగర్,జనరల్ సెక్రెటరీ ఎర్ర శ్రీనివాస్ కురుమ,బండ సురేష్ కురుమ,కరికే మహేష్ కురుమ,బట్కిరి కుమార్ కురుమ తదితరులు పాల్గొన్నారు.

## తిరుమల శ్రీవారిని దర్శించుకున్న బెల్లంపల్లి శాసనసభ్యులు గడ్డం వినోద్ వెంకటస్వామి



**బెల్లంపల్లి,జులై22(సూర్యరేఖ)** కలియుగ దైవం తిరుమల శ్రీవెంకటేశ్వర స్వామి వారిని బెల్లంపల్లి శాసనసభ్యులు గడ్డం వినోద్ వెంకటస్వామి కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు.మంగళవారంవేకువజామున సతీసమేతంగా శ్రీవారి సుప్రభాత సేవలో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం వీరికి ఆలయ రంగనాయకుల మండపంలో వేద పండితులు వేద ఆశీర్వదించనం చేయగా,ఆలయ అధికారులు స్వామి వారి శేష వస్త్రాలతో సత్కరించి తీర్ధ ప్రసాదాలు అంద జేశారు.తెలంగాణ రాష్ట్రం,నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో,పాడి పంటలతో అభివృద్ధి పథంలో సాగిపోవాలని స్వామివారిని మనసారా వేడుకున్నారు.ప్రజల సంక్షేమం బెల్లంపల్లి ప్రాంత అభివృద్ధి కొరకు శ్రీవారిని ఆశీస్సులు కోరారు.

## ఘనంగా దుర్గానగర్ పలారం బండి ఊరేగింపు మహోత్సవం..



**నాంపల్లి,హైద్రాబాద్,జూలై22(సూర్యరేఖ)**బోనాల పండుగను పురస్కరించుకొని నిర్వహించే ఫలహారం బండి ఊరేగింపు మహోత్సవం బీఆర్ఎస్ పార్టీ జియాగూడ డివిజన్ అధ్యక్షులు నరహరిచారి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కావూరి వెంకటేష్,బొక్క సత్యనారాయణ కిషోర్ హేమంత్ శివ మధు, దేవేందర్ సంతోష్ హరి ఓం తదితరులు పాల్గొన్నారు.

## పచ్చి రొట్టె ఎరువుల వాడకం చాలా ఉపయోగకరం..

**మండల వ్యవసాయ అధికారి సోమలింగారెడ్డి.**




**నిజాంపేట,జూలై22(సూర్యరేఖ)** వరి పొలం నాటుకునే రైతులు పచ్చి రొట్టె జీలుగు ఎరువులు వాడడం ద్వారా చాలా లాభాలు పొందవచ్చని నిజాంపేట మండల వ్యవసాయ అధికారి సోమలింగరెడ్డి అన్నారు.ఈ సందర్భంగా మంగళవారం జీలుగు పంటను పరిశీలించి రైతులతో మాట్లాడుతూ...పచ్చి రొట్ట చల్లిన 40 రోజుల తర్వాత పూత దశలో బాగా కలియ దున్నడం వలన కార్బోనా సేంద్రియ పదార్థం నత్రజని మరియు బాస్వరం వంటి పోషకాలు వరి పంటకు పుష్కలంగా లభిస్తాయని,అలాగే బాగా మురిగిన ఎస్ఎస్ వి సింగల్ సూపర్ ఫాస్ట్ ఎరువు చల్లుకుంటే ఇంకా మంచిది.నత్రజని ఫిక్సింగ్ బ్యాక్టీరియా నైట్రోజన్ ఫిక్సిల్స్ భాఫెవిక్ కూడా లభిస్తుందని, తద్వారా రసాయనకి ఎరువులు వాడడం తగ్గించుకోవచ్చని,అధిక దిగుబడులను సాధించవచ్చు..ఈ సంవత్సరం మండలంలో 200 క్వింటాళ్ల జీలుగు విత్తనాలను రాయితీపై రైతులకు పంపిణీ చేయడం జరిగిందని,తదనగుణంగా దాదాపు 1458 ఎకరాలలో జీలుగు పంట రైతులు పండించారని పేర్కొన్నారు.

# ఫలహార బండ్ల ఊరేగింపులో పాల్గొన్న రామంతపూర్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకటరావు








**ఉప్పల్,జూలై22 (సూర్యరేఖ)**రామంతపూర్ డివిజన్‌లో ఆషాఢ మాసబోనాల సందర్భంగా నిర్వహించిన వివిధ ఫలహార బండ్ల ఊరేగింపుల కార్యక్రమాలలో కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకటరావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా డప్పుల వాయిద్యాలు,శివసత్తుల నృత్యాలు, పోతరాజుల విన్యాసాలు,పసిపిల్లల నుండి వృద్ధుల వరకు తీన్మార్ ఆటలతో డివిజన్ అంతా ఉత్సాహంగా మారింది.అమ్మవారి బోనాల తొట్టెల ఊరేగింపులు అంగరంగ వైభవంగా నిర్వహించబడ్డాయి.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ...డివిజన్ లోని ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని మనస్ఫూర్తిగా ప్రార్థించామని తెలిపారు.నెహ్రూనగర్ బద్ధి పోచమ్మ దేవాలయం, భవాని యూత్ అసోసియేషన్ నెహ్రూనగర్, గంగపుత్ర యూత్ అసోసియేషన్,రాజు యాదవ్ మహంకాళి అసోసియేషన్ రామంతపూర్ యాదవ సంఘం ఓల్డ్ రామంతపూర్ మహంకాళి దేవాలయం రేణుక ఎల్లమ్మ యూత్ అసోసియేషన్ కామాక్షిపురం ఓల్డ్ రామంతపూర్ శ్రీఉరో పోచమ్మ, దేవాలయం యూత్ అసోసియేషన్ కార్పొరేటర్ తో పాటు డివిజన్ మహిళా మోర్చా అధ్యక్షురాలు తాళ్లమంగ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# రామంతపూర్ లో అంగరంగ వైభవంగా కొనసాగిన ఫలహారం బండి ఊరేగింపు





**ముఖ్య అతిథులుగా పాల్గొన్న సినీ దర్శకులు, నిర్మాత త్రినాథరావు నక్కిన,ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**

**ఉప్పల్,జూలై22 (సూర్యరేఖ)** రామంతపూర్ రాజుయాదవ్,యాదయ్య హోటల్ బోటి చిన్న పలారం బండి ఊరేగింపు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా సినీ దర్శకులు నిర్మాత త్రినాథరావు నక్కిన, ప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,మాజీ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి,సినీ రచయిత శ్రీనివాస్ రావు, జన్నంపల్లి వెంకటేశ్వర రెడ్డి,గడ్డం రవికుమార్, కడతాల రాజేష్,సుధాకర్ రెడ్డి,దేవేంద్రచౌదరి,లు ఊరేగింపులో పాల్గొని ఆకర్షణగా నిలిచారు.ఈ సందర్భంగా డప్పుల వాయిద్యాలు శివసత్తుల నృత్యాలు,పోతరాజుల విన్యాసాలు పసిపిల్లల నుండి వృద్ధుల వరకు తీన్మార్ ఆటలతో ఊరేగింపు ఉత్సాహంగా కొనసాగింది.పెద్ద ఎత్తున మహిళలు భక్తులు పాల్గొని ఊరేగింపును తిలకించి పునీతులయ్యారు. ఫలహారపు బండి ఊరేగింపులో భక్తులు ప్రజలు కని విని ఎరుగని రీతిలో పాల్గొని విజయవంతం చేసినందుకు నిర్వాహకులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వివిధ కుల సంఘాల నాయకులు అన్ని పార్టీల నాయకులు,స్వచ్ఛంద సమస్యలను ప్రతినిధులు పాల్గొన్నారు.

# చిల్కానగర్ డివిజన్ అభివృద్ధికి నిధులు కేటాయించండి





**ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**

**ఉప్పల్,జూలై22(సూర్యరేఖ)** ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్,తో కలిసి జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ ని తన కార్యాలయంలో కలిసి చిల్కానగర్ డివిజన్ అభివృద్ధికి నిధులు కేటాయించాల్సిందిగా కోరడం జరిగింది. చిల్కానగర్ డివిజన్లోని యాదగిరి రేషన్ షాప్ ఎదురుగా ఉన్న వీధిలో స్ట్రాంవాటర్ డ్రైన్స్ మరియు సిసి రోడ్ల కొరకు,సాయిరాంనగర్ కాలనీలో,శ్రీనగర్ కాలనీ మరియు ధర్మపురికాలనీ,రాఘవేందర్ నగర్ కాలనీలో స్ట్రాంవాటర్ డ్రైన్ మరియు సిసి రోడ్ల కొరకు బీరప్పగడ్డ రామాలయం ఎదురుగా బీరప్ప ఆలయం ఎదురుగా,బీరప్పగడ్డ కమ్యూనిటీ హాల్ మొదటి అంతస్తు కొరకు మరియు పలు స్ట్రాంవాటర్ డ్రైన్,లకు మరియు సిసి రోడ్లకు వెంటనే నిధులు కేటాయించాలని కోరడం జరిగింది.అదేవిధంగా ఇందిరానగర్ మల్లికార్జుననగర్ వైపు దారిలో ఉన్న ఇరిగేషన్ నాలాపై కల్వర్టుకు నిధులు కేటాయించాల్సిందిగా కోరడం జరిగింది.జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ సానుకూలంగా స్పందిస్తూ పైన వివరించిన అభివృద్ధి పనులకు వీలైనంత త్వరలో నిధులు కేటాయిస్తానని హామీ ఇవ్వడం జరిగింది.

## రోడ్లపై ఫుల్ కేజీవిల్ ట్రాక్టర్లు తిరిగితే చర్యలు తప్పవు..

**ఎస్ఐ రాజేష్**




**నిజాంపేట,జూలై22(సూర్యరేఖ)** వర్షాకాలంలో ట్రాక్టర్ యజమానులు డాంబర్ రోడ్లపై ఫుల్ కేజువిల్స్‌తో తిరిగితే చర్యలు తీసుకుంటామని నిజాంపేట ఎస్ఐ రాజేశ్ హెచ్చరించారు.ఫుల్ కేజీవీలతో ట్రాక్టర్ రోడ్లపై రావడంతో రోడ్లు పాడవుతాయని.వ్యవసాయ పనుల కోసం ట్రాక్టర్ నిర్వాహకులు వ్యవసాయ క్షేత్రాల వద్దే ఫుల్ కేజువిల్ పనులను చేపట్టాలని సూచించారు.రోడ్లపై తిరిగితే సంబంధిత ట్రాక్టర్ యజమానులపై కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలను పాటించాలన్నారు.

## పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లను బాధితులకు అప్పగింత..

**ఎస్సై రాజేష్**



**నిజాంపేట,జూలై22(సూర్యరేఖ)** మండల కేంద్రానికి చెందిన గవ్వల నాగరాజు, గరుగుల సూర్యచంద్ర,రాజు,వెంకటాపూర్ (కె)గ్రామానికి చెందిన గోపరి నాగరాజు,(భూంపల్లి) మండలం వీరారెడ్డిపల్లె గ్రామానికి చెందిన రంగమైన రాజయ్య,నార్లాపూర్ గ్రామానికి చెందిన బదనకంటి పర్శరాములు,మొత్తం 5 గురు బాధితులు తమ మొబైల్ ఫోన్లు గత మూడు నెలల క్రితం పోగొట్టుకొగా బాధితులు నిజాంపేట పోలీసు స్టేషన్ ను సంప్రదించి ఫిర్యాదు చేయగా సీఈఐఆర్ వెబ్సైటు ద్వారా ట్రాప్ చేసి బాధితులకు తమ మొబైల్ ఫోన్లను మంగళవారం అందించడం జరిగిందని ఎస్సై రాజేష్,పేర్కొన్నారు.ఎవరైనా ఫోన్ పోగొట్టుకున్నట్లయితే వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లయితే తమ ఫోను తిరిగి పొందవచ్చున్నారు.

## నేడు పాఠశాలలు,జూనియర్ కాలేజీల బంద్..

**విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ విద్యార్థి సంఘాల బంద్**








**రాజేంద్రనగర్,జూలై 22 (సూర్యరేఖ)** రాష్ట్రంలోని పాఠశాలలు,జూనియర్ కాలేజీల బంద్‌కు వామపక్ష విద్యార్థి సంఘాలు పిలుపునిచ్చాయి.దీంతో బుధవారం విద్యాసంస్థలు బంద్ కానున్నాయి. ప్రభుత్వ విద్యాసంస్థల్లో నెలకొన్న విద్యారంగ సమస్యలను పరిష్కరించడంతోపాటు ప్రైవేట్ విద్యా సంస్థల్లో ఫీజుల దోపిడీని అరికట్టాలని డిమాండ్ చేస్తూ ఏఐఎస్ఎఫ్ ఎస్ఎఫ్ఐ, పీడీఎస్‌యూ ఏఐడీఎస్ఓ ఏఐఎస్‌బీ ఏఐఎఫ్‌డీఎస్, ఏఐపీఎస్ యూ విద్యార్థి సంఘాలు బంద్‌ను పాటించనున్నాయి.ప్రభుత్వ విద్యాసంస్థ ల్లో ఖాళీ పోస్టుల భర్తీ,మధ్యాహ్న భోజన పథకం విస్తరణ, స్కాలర్‌షిప్‌ల విడుదల వంటి పలు డిమాండ్లతో విద్యార్థి సంఘాల నేతలు ఆందోళన బాట చేపట్టనున్నారు.

**డిమాండ్లు ఇవి..**

ప్రైవేట్ కార్పోరేట్ విద్యాసంస్థల్లో ఫీజు నియంత్రణ చట్టం తీసుకురావాలి, ఖాళీగా ఉన్న టీచర్,ఎంఈవో,డీఈవో పోస్టులు భర్తీ చేయాలి ఇంటర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలి పెండింగ్ స్కాలర్‌షిప్స్, ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు విడుదల చేయాలి.అన్ని ప్రభుత్వ విద్యా సంస్థలకు మౌళిక సదుపాయాలు కల్పించి,నిధులు ఇవ్వాలి,పెండింగ్ మెస్,కాస్మోటిక్ ఛార్జీలను విడుదల చేయాలి అద్దె భవనాలలో నడుస్తున్న వసతి గృహాలకు స్వంత భవనాలు నిర్మించాలి. గురుకులాల్లో అశాస్త్రీయంగా తీసుకు వచ్చిన సమయపాలనను మార్చాలి. బెస్ట్ అవైలబుల్ స్కీం పెండింగ్ బకాయిలు విడుదల చేయాలి. విద్యార్థులకు ఆర్టీసీలో ఉచిత బస్‌పాసులు ఇవ్వాలి.ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఖాళీగా ఉన్న పోస్టులు భర్తీ చేయాలి. ఎన్ఈపీ తెలంగాణలో అమలు చేయకుండా అసెంబ్లీలో తీర్మానం చేయాలి.

# ఉప్పల్ భగాయత్‌కు మహార్ధశ.. రూ.30 కోట్లతో అభివృద్ధి పనులు




**పారిశుద్ధ్యం,ఫాగింగ్‌కు కోసం ప్రత్యేక చర్యలు.**

**ఉప్పల్,జూలై22(సూర్యరేఖ)** ఉప్పల్ భగాయత్‌లోని హెచ్ఎండీఏ లేఅవుట్‌లో సమస్యలు తీరనున్నాయి.సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలతో ప్రభుత్వ యంత్రాంగం కదిలింది. ఇందుకు ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి మందుముల పరమేశ్వర్‌రెడ్డి,ఉప్పల్ కార్పొరేటర్ రజితరెడ్డి ప్రత్యేక చొరవ తీసుకున్నారు. మంగళవారం ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ సమక్షంలో పరమేశ్వర్‌రెడ్డి, మందుముల రజితారెడ్డి,ఉప్పల్ భగాయత్ రైతు సంఘం,ప్లాట్ల యజమానులతో సమావేశం జరిగింది. పరమేశ్వర్‌రెడ్డి లేఅవుట్‌లో ఉన్న సమస్యలను ఇటీవలను జిల్లా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు దృష్టికి తీసుకెళ్లిన విషయం తెలిసిందే. ఇదే సమస్యలను సైతం ఈ సందర్భంగా పరమేశ్వ ర్‌రెడ్డి జడ్‌సీకి వివరించారు.జడ్‌సీ ప్రతి సమస్యపై సానుకూలంగా స్పందించారు.అన్ని రకాల సమస్య ల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఇందుకు రూ.30 కోట్ల నిధులను సైతం కేటాయించనున్న ట్టుగా తెలిపారు. లే అవుట్‌లో పారిశుద్ధ్య సమస్యకు సత్వర చర్యలను చేపట్టనున్నట్టుగా జడ్‌సీ తెలిపారు. దోమల సమస్య పరిష్కారానికి సైతం ప్రత్యేకంగా ఫాగింగ్ యంత్రాన్ని దీనికే కేటాయించనున్నట్టుగా చెప్పారు.వీధి దీపాలు రోడ్లపై పడిన గుంతలను పూడ్చడం డ్రైనేజీ,ఇతర అన్ని రకాల సమస్యలను పరిష్కరించేలా చర్యలు చేపడుతామన్నారు. ముఖ్యంగా లేఅవుట్‌లోని ఖాళీ స్థలాల పరిరక్షణకు చుట్టూ గోడలను నిర్మించను న్నట్టుగా చెప్పారు. కార్యక్రమంలో ఎస్ఈ అశోక్ రెడ్డి,ఈఈ హరికృష్ణ డి.ఈ.వెనల్ గౌడ్ ఏఈ రాజ్ కుమార్,రైతు సంఘం నాయకులు దుబ్బ నరసింహారెడ్డి,మేకల హనుమంత్ రెడ్డి,గోనె అర్జున్ రెడ్డి,గోనె ప్రభాకర్ రెడ్డి ఉప్పల్ భగాయత్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ మేకల మధుసూదన్ రెడ్డి,సభ్యులు వక్కంటి శ్రీనివాస్ రావు,శివప్రసాద్ చంద్రశేఖర్ రెడ్డి బంగ్లా శ్రీనివాస్ రెడ్డి, సుభాన్ రెడ్డి అంజిరెడ్డి నరేంద్రచౌదరి,వినోద్, పాల్గొన్నారు.

## అమ్మవారి తొట్టెల ఊరేగింపు,ఫలహార బండి ఊరేగింపులు పాల్గొన్న తవిడ బోయిన గిరిబాబు, నాయకులు




**ఉప్పల్,జూలై 22(సూర్యరేఖ)** రామంతపూర్ మహంకాళి అమ్మవారి బోనాల పండుగ సందర్భంగా ఫలహారం బండి,తొట్టెల ఊరేగింపు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రామంతపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తవిడ బోయిన గిరిబాబు,పబ్బోజు బిక్షపతిచారి,ఇంటర్నేషనల్ పవర్ లిఫ్టింగ్ గోల్డ్ మెడలిస్ట్ ధీటి మనోజ్,గణేష్,రామంతపూర్ గంగపుత్ర బెస్త సేవా సంఘం అధ్యక్షులు వెంపటి సైదులు,బాకీ మల్లేష్,గంగపుత్ర యూత్ లీడర్ భాషా బోయిన శ్రీనివాస్,పబ్బు గణేష్,సత్యనగర్ కాలనీ డేనియల్ కృష్ణ,వీరేష్ బాలకృష్ణ రామంత పూర్ గంగపుత్ర సంఘం సభ్యులు పెద్దపల్లి కిష్టయ్య,కాయ ఉపేందర్,రచ్చ రామస్వామి కాపర్తి మోహనకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాలతో మోసపోయి ఆత్మహత్యలే దిక్కంటున్న రైతన్నలు




**అమ్యామ్యాల మత్తులో పట్టించుకోని వ్యవసాయ అధికారులు..**

**నాంపల్లి,హైద్రాబాద్,జూలై 22 (సూర్యరేఖ)** బంగారు తెలంగాణను కాంగ్రెస్ పాలనలో రైతుల ఆత్మహత్యల తెలంగాణగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్చేసినాడని బీఆర్ఎస్ పార్టీ కార్వాన్ నియోజక వర్గం సీనియర్ నాయకులు గున్నాల రంగారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గున్నాల రంగా రెడ్డి మాట్లాడుతూ.. మహబూబాద్ జిల్లా బయ్యారం మండలం గంధంపల్లి గ్రామానికి చెందిన నాయిని వెంకన్నఏడు ఏకరాల పొలం కౌలుకు తీసుకొని వ్యవసాయం చేస్తుకుంటున్న సందర్భంలో రైతుకి నకిలీ మొక్క జొన్న విత్తనాలను స్థానిక షాపు యజమాని మోసం చేయడం పట్ల ఆందోళనతో ఆగ్రహం వ్యక్తం చేసారు.భార్య పుస్తెల తాడు తాకట్టు పెట్టి విత్తనాలు కొంటే నకిలీ మొక్కజొన్న విత్తనాలు అమ్మారని కన్నీరు మున్నీరైన మహిళా కౌలు రైతు పరిస్థితి హృదయ విదారకంగా ఉందన్నారు.విత్తనాలు నాటి 45 రోజులు అవుతున్న ఏపుగా పెరగాల్సిన సమయంలో ఒక్కొక్కటిగా చనిపోతున్నాయని రైతు దంపతులు ఆందోళన చెందుతు ప్రభుత్వం మాకు న్యాయం చేయకపోతే మా భార్య భర్తలు ఇద్దరం ఇదే పంట చేనులో పురుగులమందుతాగి చనిపోతామని ఆవేదనతో రోదిస్తున్న ఘటన చుసిన వారికీ కంట తడి పెట్టిస్తుందని అన్నారు.ప్రభుత్వం వెంటనే స్పందించి నకిలీ విత్తనాల అమ్మిన షాప్ పై,సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకోని,భాదిత రైతు కుటుంబానికి తగు న్యాయం చేయాలని బీఆర్ఎస్ పార్టీ కార్వాన్ నియోజక వర్గం సీనియర్ నాయకులు గున్నాల రంగా రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



## పలాహారం బండి ఊరేగింపులో ప్రభు పూజారి..



**నాంపల్లి,హైద్రాబాద్,జూలై 22(సూర్యరేఖ)** ఆషాఢ మాస బోనాల పండుగను పురస్కరించుకొని నిర్వహించే ఫలహారం బండి ఊరేగింపు మహోత్సవంలో సోమవారం ఆషాఢమాసంను పురస్కరించుకుని అమ్మ వార్లకు అభిషేకం,ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేసిన భక్తులు అమ్మవారికి ఒడి బియ్యం పోసి నైవేద్యాలు సమర్పించారు.అనంతరం భారతీయ జనతా పార్టీ అనుబంధ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యాలయ సహ కార్యదర్శి ప్రభు పూజారి మొక్కులు చెల్లించుకున్నారు.ఈ సందర్భంగా ప్రభు పూజారి మాట్లాడుతూ...అమ్మవార్లకు సకాలంలో వర్షాలు సంవృద్ధిగా కురిసి పాడిపంటలు బాగా పండాలని,పిల్ల పాపలు ఆయుఆరోగ్యాలతో సంతోషంగా ఉండేలా చూడాలని వేడుకున్నారు.డప్పు చప్పుళ్ల నడుమ శివసత్తుల పూనకాలు,పిల్లలు పెద్దలు,యువకుల నృత్యాల నడుమ పురవీధులగుండా ఊరేగింపుగా వచ్చిన పలహార బండికి మహిళలు సాఖాలు సమర్పించారు

## నేర్థం బాలకృష్ణ ఈశ్వర్ గౌడ్,ను ఆశీర్వదించిన మాజీ మంత్రి కేటీఆర్



**ఉప్పల్,జూలై 22(సూర్యరేఖ)**బీ ఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్,మాజీ మంత్రి కేటీఆర్ ను మంగళవారం ఉదయం ఆయన నివాసంలో తెలంగాణ ఉద్యమకారుడు,మాజీ రాష్ట్ర కార్యదర్శి నేర్థం భాస్కర్ గౌడ్ తనయుడు నేర్థం బాలకృష్ణ ఈశ్వర్ గౌడ్ జన్మదినోత్సవాన్ని పురస్కరించు కొని మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా కేటీఆర్ బాలకృష్ణ ఈశ్వర్ గౌడ్ ను ఘనంగా సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి ఆశీర్వదించారు.తన ఆశీస్సులతోపాటు ముక్కోటి దేవతల ఆశీస్సులతో ఇంతగానో ఎదిగి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.


## వర్షా కాలాన్ని దృష్టిలో పెట్టుకొని ముందస్తు చర్యలు తీసుకుంటున్నాం..

**నాచారం కార్పోరేటర్ శాంతి సాయిజన్ శేఖర్**



**ఉప్పల్,జూలై 22 (సూర్యరేఖ)**వర్షాకాలంలో నీళ్లు నిలువకుండా అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు నాచారం కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ తెలిపారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ. వర్షాకాలంలో ఎక్కడ ముంపు లేకుండా చూసేందుకు ముందస్తు జాగ్రత్తగా నీళ్లు నిలిచే అవకాశం ఉన్న ప్రతి మ్యాన్ హొూల్ లో ఉన్న పూడికను హైడ్రా సిబ్బందిచే తొలగించే పనులు ప్రతిరోజు చేయించడం జరుగు తుందన్నారు.నాచారంలో ఇదివరకు ఎన్నడూ కూడా ఇంత క్రమశిక్షణతో ప్రతి మ్యాన్ హొూల్ కవర్లలో పేర్కొన్న మట్టి తొలగిస్తూ పూడికను కూడా తొలగించడం జరుగుతోందని,ప్రతిరోజు హైడ్రా సిబ్బందికి డివిజన్లో ఎక్కడెక్కడ సమస్యత్మక ప్రదేశాలు చూపించి జాగ్రత్తలు తీసుకోవడం తీసుకుంటున్నామని కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ తెలియజేశారు ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సాయి జెన్ శేఖర్,వాసు,హైడ్రా సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 24వ తేదీన అమ్మవారి ఒడిబియ్యం..



**రాజేంద్రనగర్,జులై22(సూర్యరేఖ)** తెలంగాణ సంస్కృతి,సంప్రదాయాలకు ఆషాఢమాసం బోనాలు అద్ధం పడుతాయని శ్రీ ఈదమ్మ శ్రీభూలక్ష్మమ్మ దేవాలయం కమిటీ సభ్యులు తెలిపారు.అమ్మవారి బోనాల పండుగ సందర్భంగా రాజేంద్రనగర్ లోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ఉన్న శ్రీ ఈదమ్మ శ్రీభూలక్ష్మమ్మ దేవాలయంలో అమ్మవారి ఒడిబియ్యం 24వ తేదీ గురువారం అమావాస్య రోజున మధ్యాహ్నం నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మహా ప్రసాదం ఉంటుందని,భక్తులందరూ తీర్ధ ప్రసాదం తీసుకొని అమ్మవారి కృపాకటాక్షాలకు పాత్రులు కావాలని కోరారు.

# వైభవంగా తొట్టెల ఊరేగింపు







**తెలంగాణ సంస్కృతికి ప్రతీక బోనాలు..**
**రాజేంద్రనగర్ సర్కిల్లో మూడోరోజు జాతర..**
**రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్,డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి**

**రాజేంద్రనగర్,జులై22(సూర్యరేఖ)** రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని మైలార్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలో ఆషాఢ మాసం బోనాల తొట్టెల ఊరేగింపులు అంగరంగ వైభవంగా నిర్వహించారు.డివిజన్ పరిధిలోని బాబుల్ రెడ్డినగర్ లో నిర్వహించిన "ఆషాడ మాసం బోనాల పండుగ" సందర్భంగా బాబుల్ రెడ్డి నగర్ బొడ్రాయి నల్ల పోచమ్మ టెంపుల్ అమ్మవారి వెండి తొట్టెల, సాయిబాబానగర్ మధుబన్ కాలనీలోని పలు అమ్మవారి తోట్టెల ఊరేగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్,డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు.దీంతో పాటు ప్రజలందరికీ బోనాల పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. బోనాల పండుగ తెలంగాణ సంస్కృతికి ప్రతీకని తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఎల్లవేళ లా ఉండాలని ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఇంత మంచి కార్యక్రమాన్ని ఇంత ఘనంగా విజయవంతంగా నిర్వహిస్తున్నందుకు యువకులకు అభినందించి పండగ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో డివిజన్లోని పలు ముఖ్య నాయకులు బుచ్చిరెడ్డి రమేష్ రెడ్డి,సంతూ గౌడ్,నరసింహారెడ్డి తలారి చిన్న,భూషణ్,శివ,అంకిత్,బస్తీలలో ముఖ్య నాయకులు దేవాలయ కమిటీ సభ్యులు యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎంపీటీసీకి గులాబీ.. జెడ్పీటీసీకి తెలుపు రంగు...

**రాజేంద్రనగర్,జులై22(సూర్యరేఖ)** ఎంపీటీసీకి గులాబీ..జెడ్పీటీసీకి తెలుపు రంగు..బ్యాలెట్ పేపర్లు కలర్ ఫైనల్..అయ్యిందని అధికారులు తెలిపారు. ఈ మేరకు జిల్లా అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు.21 ఏళ్లు నిండిన వారు పోటీకి అర్హులని అన్నారు.ఇద్దరు పిల్లల కంటే ఎక్కువ ఉన్న వారు కూడా (ముగ్గురు పిల్లలు ఉన్నవారు కూడా) పోటీకి అర్హులేనని వివరించారు.బ్యాలెట్ పేపర్ పై నోటా గుర్తు అని అన్నారు.400 మందికి ప్రిసైడింగ్ అధికారి ఉండనున్నారని,ముగ్గురు ఎంపీటీసీలకు ఒక రిటర్నింగ్ అధికారి ఉండనున్నట్లు వెల్లడించారు. జెడ్పీటీసీ,ఎంపీటీసీ సర్పంచ్ వార్డ్ మెంబర్ కు పోటీ చేసేవారు కచ్చితంగా 21 ఏళ్ల నిండి ఉండాలన్నారు.ఏదైనా గ్రామ సేవలకు గాని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల అధికారి ఉద్యోగి ప్రభుత్వ నిధులనుంచి సహాయం పొందుతున్న ఏదైనా సంస్థలోని ఉద్యోగి శాసనసభ,పార్లమెంటు ఉభయ సభలు చేసిన చట్టం కింద ఏర్పాటు





అయిన ఏదైనా సంస్థ కార్యనిర్వాక సభ్యుడు ఉద్యోగి వీరిలో ఎవరు కూడా స్థానిక సంస్థల్లో పోటీ చేసేందుకు అనర్హులన్నారు. ఇద్దరు పిల్లల కంటే ఎక్కువగా ఉన్నవారు సైతం ఈ ఎన్నికల్లో పోటీ చేయవచ్చన్నారు.ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీరాజ్ చట్టంలో మార్పు తీసుకువచ్చిందని వెల్లడించారు.ఈసారి నోటా గుర్తు సైతం బ్యాలెట్ పేపర్లో ఉండనుందన్నారు.

# ఉమ్మడి దేవాలయ కోర్ కమిటీ సభ్యులు ఉమ్మడి దేవాలయ కమిటీ నూతన అధ్యక్షునిగా సెంట్రింగ్ శంకర్ ఏకగ్రీవ ఎన్నిక

**రాజేంద్రనగర్,జులై22(సూర్యరేఖ)** ఉమ్మడి దేవాలయ కోర్ కమిటీ సభ్యులు ఉమ్మడి దేవాలయ కమిటీ నూతన అధ్యక్షునిగా సెంట్రింగ్ శంకర్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా ఆయన సంతోషం వ్యక్తం చేశారు.ఈ కమిటీలో సెక్రటరీగా కింగిరి శేఖర్,కోశాధికారిగా జెసిబి ప్రకాష్,కోర్ కమిటీ సభ్యులు ఎస్.వెంకటేష్ సోమ శ్రీనివాస్ గుప్తా,బెల్లంపల్లి వెంకటేష్ పోతురాజు మల్లేష్ ఎల్.క్రిష్టప్ప లక్ష్మణ్ పటక్ మల్లేష్,నూతన కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఉమ్మడి దేవాలయ కమిటీ అధ్యక్షుడు మాట్లాడుతూ...గుడి పరిశుభ్రతతో పాటు గుడికి ఆదాయం వచ్చే విధంగా కృషిచేసి దేవాలయ అభివృద్ధికి కమిటీ సభ్యులం శాయ శక్తుల కృషి చేస్తామని తెలియజేశారు. అదేవిధంగా తమ మీద నమ్మకం ఉంచి ఉమ్మడి



దేవాలయ అధ్యక్షునిగా ఏకగ్రీవంగా నియమించిన కోర్ కమిటీ సభ్యులకు ఎప్పుడు రుణపడి ఉంటానని,వారి మాట చూచా తప్పకుండా పాటిస్తానని,దేవాలయ ఆవరణలో ఇలాంటి అసాంఘిక కార్యకలాపాలకు చోటు ఉండదని,దేవాలయానికి వచ్చే భక్తులకి ప్రశాంతకరమైన వాతావరణాన్ని కల్పించే విధంగా కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో మల్లేష్,రాజ్ కుమార్,బి కుమారస్వామి అంజి,రాజ్ కుమార్ రవి వెంకటరమణ



గుప్తా,కిషోర,బాల్ రాజ్,ఓం ప్రకాష్,రమేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరా మహిళా శక్తి సంబరాలను విజయవంతం చేయండి..

**తహసిల్దార్ సతీష్ కుమార్ శర్మ**




**మందమర్రి,జులై 22(సూర్యరేఖ)** మహిళల ఆర్థిక సాధికారత కోసం మండలంలోని అందుగులపేట సాయిమిత్ర గార్డెన్స్ లో బుధవారం నిర్వహిస్తున్న ఇందిరా మహిళా శక్తి సంబరాలను జయప్రదం చేయాలని మందమర్రి మండల తహసిల్దార్ పనకంటి సతీష్ కుమార్ శర్మ అన్నారు. మంగళవారం వెలువరించిన ఒక ప్రకటనలో తహసిల్దార్ మాట్లాడుతూ. మహిళా సాధికారత సంబరాల్లో బాగంగా బుధవారం నిర్వహిస్తున్న ఇందిరా మహిళా శక్తి సంబరాలకు ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్మిక గనులశాఖ మంత్రి జి.వివేక్ వెంకటస్వామి హాజరై ప్రభుత్వం అందిస్తున్న వివిధ సంక్షేమ పథకాల్లో భాగంగా నూతనంగా మంజూరైన రేషన్ కార్డులు,కళ్యాణ లక్ష్మి,షాధి ముభారక్ చెక్కులను లబ్ధిదారులకు మంత్రి చేతుల మీదుగా పంపిణీ చేస్తారని తెలిపారు.కావున మండలంలోని లబ్ధి దారులు బుధవారం ఉదయం పది గంటలకు హాజరు కావాలని కోరారు.

## ఆర్.ఎం.పి దవాఖానాలు తనిఖీ చేసిన డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ అనిలా



**రామాయంపేట,జూలై22(సూర్యరేఖ)**రామాయంపేట పట్టణంలోని గణపతి ఆయుర్వేదిక ఆర్ఎంపీ దవాఖానాను డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ అనిలా మంగళవారం తనిఖీ చేయడం జరిగింది. ఆస్పత్రిలో చికిత్స చేయించుకున్న ఓ బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఈ తనిఖీ చేసినట్లు సమాచారం.ఇష్టానుసారంగా వైద్యం చేస్తే చట్టపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఈమె వెంట ప్రగతి ధర్మారం వైద్యురాలు హరిప్రియ, మెడికల్ ఆఫీసర్ ప్రదీప్ రావు,డెమో ఆఫీసర్ శ్రీనివాస్ ఉన్నారు.

## మాజీ మంత్రి హరీష్ రావును కలసిన పిట్టల నరేశ్ ముదిరాజ్



**ఉప్పల్,జూలై 22 (సూర్యరేఖ)** మాజీ మంత్రివర్యులు సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావును మంగళవారం వారి నివాసంలో చిల్కానగర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తెలంగాణ ఉద్యమకారుడు పిట్టల నరేష్ ముదిరాజ్ మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా హరీష్ రావు పిట్టల నరేష్ ను సత్కరించారు.

## సహాయక సంఘాల సభ్యుల ఉత్పత్తుల మేళా..

**రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన మున్సిపల్ కమిషనర్ తన్నీరు రమేష్**



**బెల్లంపల్లి,జూలై22 (సూర్యరేఖ)** బెల్లంపల్లి మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం సహాయక సంఘాల సభ్యుల ఉత్పత్తుల మేళా నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ తన్నీరు రమేశ్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ప్రభుత్వం ప్రవేశపెట్టిన వందరోజుల ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా 50 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా మేళా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పట్టణ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు,స్వయం సహాయక సంఘాల సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

# వర్షాల నేపథ్యంలో ప్రజలు ఇబ్బందులు పడకుండా చర్యలు



సమీక్షా సమావేశంలో సర్కిల్ డిప్యూటీ కమిషనర్ డాక్టర్ కె.రవికుమార్







**రాజేంద్రనగర్,జులై22(సూర్యరేఖ)** వర్షాల నేపథ్యంలో ప్రజలు ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని రాజేంద్రనగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ డాక్టర్ కె.రవికుమార్ వెల్లడించారు.సర్కిల్ కార్యాలయంలో ఎస్ఎఫ్ఏలు, ఏఎంఓహెచ్,లతో స్థానికంగా సమస్యలపై చర్చించారు.ఈ సందర్భంగా డీసీ డాక్టర్ కె.రవికుమార్ మాట్లాడుతూ...స్థానికంగా పారిశుద్ధ్య సిబ్బంది విధులను సక్రమంగా నిర్వహించాలన్నారు.ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు పడకుండా చూడాలన్నారు. వర్షాల నేపథ్యంలో ఎక్కడ సమస్యలు ఎదురైనా తన దృష్టికి తీసుకురావాలని,వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు.భారీ వర్షాల హెచ్చరికల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.లోతట్టు ప్రాంతాల ప్రజలు ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకుంటున్నామని సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆదేశాలు జారీ చేశారు. ప్రధాన రహదారి పారిశుద్ధ్య నిర్వాహణలో ఎస్ఎఫ్ఏలు ఎస్.జవాన్లకు బాధ్యతలను నిర్ణయించారు.ఆదేశాలు పాటించకపోతే సిబ్బందిపై జరిమానాలు విధించబడతాయని వెల్లడించారు.భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అత్యవసరమైతేనే బయటకు రావాలని,లేదంటే ఇంటికే పరిమితం కావాలని ప్రజలకు సూచించారు. అధికారులు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని,ఫిర్యాదులపై సత్వరమే స్పందించాలని డిసి రవికుమార్ ఆదేశించారు.రోడ్డుపై నిలిచిన వీటిని ఎప్పటికప్పుడు తొలగించాలని సిబ్బందికి సూచించారు.ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు హరిహర వీరమల్లు ప్రీమియర్ షో..



**గుండా సంతోష్ నేత**

**కామారెడ్డి,జూలై 22 (సూర్యరేఖ)** ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి నటించిన హరిహర వీరమల్లు చిత్రం ఒక్క రోజు ముందుగానే ప్రీమియర్ షో వేస్తున్నట్లు పవన్ కళ్యాణ్ అభిమాన సంఘం నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు గుండా సంతోష్ తెలిపారు.విజయ్ సినిమా హాల్లో బుధవారం రాత్రి తొమ్మిది గంటల 30 నిమిషాలకు షో వేయడం జరుగుతుందని అభిమానులు జనసేన కార్యకర్తలు క్రమశిక్షణతో వచ్చి సినిమాని ఆదరించాలని ఆయన తెలిపారు.స్పెషల్ షో టికెట్ ధర రూ.700 నిర్ణయించినట్లు ఆయన తెలిపారు.కాగా పవన్ కళ్యాణ్ డిప్యూటీ సీఎం అయ్యాక విడుదలయ్య సినిమా ఉండడంతో అభిమానులు భారీ బైక్ ర్యాలీలు తోపాటు ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా ప్రధాన వీధుల్లో పవన్ కళ్యాణ్ భారీ కటౌట్లు ఫ్లెక్సీలతో నింపివేశారు.థియేటర్లను లైటింగ్ మరియు పూలతో నింపివేశారు.నిజామాబాద్ కామారెడ్డి థియేటర్లలో క్వింటాళ్లు కొద్దీ పేపర్లను కట్ చేయించి పెట్టారు. ఉమ్మడి జిల్లాలో అన్ని చోట్ల ఇదే హడావిడి ఉంది.

## పారదర్శకంగా సింగరేణి క్వార్టర్,ల కేటాయింపు..



**మందమర్రి,జులై 22(సూర్యరేఖ)** మందమర్రి శ్రీరాంపూర్ ఏరియాలలో ఖాళీగా ఉన్న సింగరేణి క్వార్టర్లకు పారదర్శకంగా కాన్సిలింగ్ నిర్వహించి ఎన్.సి.డబ్ల్యూ.ఎ ఉద్యోగులకు క్వార్టర్స్ కేటాయించడం జరిగిందని పర్సనల్ మేనేజర్ ఎస్.శ్యామ్ సుందర్ తెలిపారు. మందమర్రి శ్రీరాంపూర్ ఏరియాలలో యాజమాన్యం ప్రకటించిన 100 క్వార్టర్,లకుగాను మంగళవారం సీఈఆర్ క్లబ్ లో నిర్వహించిన కౌన్సిలింగ్ కు 275 మంది కార్మికులు దరఖాస్తు చేసుకోగా సీనియారిటి ప్రాతిపాదికన వారు ఎంపిక చేసుకున్న క్వార్టర్,లను కేటాయించినట్లు ఏరియా పర్సనల్ మేనేజర్ ఎస్. శ్యామ్ సుందర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జిఎం.విజయ్ ప్రసాద్,ఎస్ఇ,ఐఈడి కిరణ్, సివిల్ ఎస్ఈ శ్రీధర్,సీనియర్ పిఓ కార్తీక్,రాజలింగు (ఒఎస్)తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవారికి పూజలు..తొట్టెల ఊరేగింపు

అంగరంగ వైభవంగా ఘటాల ఊరేగింపు...
దప్పుల దరువులు..పోతరాజులు,భక్తుల నృత్యాలు
ముగిసిన బోనాల ఉత్సవాలు..
అమ్మవారికి పూజలు చేసిన నియోజకవర్గం
**బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి**



**రాజేంద్రనగర్,జూలై 22(సూర్యరేఖ)** రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని పలు అమ్మవారి ఆలయాల్లో ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన ఘటాల ఊరేగింపు,తొట్టెల ఊరేగింపు కార్యక్రమాలలో బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేసారు.ఈ సందర్భంగా రాజేంద్రనగర్ డివిజన్ పరిధిలోని శివరాంపల్లి దళిత బస్తి పోచమ్మ దేవాలయం, శివరాంపల్లిలో మూడు గుళ్ల ఆలయం,బాబుల్ రెడ్డి నగర్ పోచమ్మ దేవాలయాలలో జరిగిన అమ్మవారి ఘటాల ఊరేగింపు ఉత్సవాలకు ఆయన హాజరై ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ కమిటీ నిర్వాహకులు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ...బోనాలను తెలంగాణ రాష్ట్ర అధికార పండుగగా ప్రకటించింది తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు.ఘటాల ఊరేగింపులు కనుల పండువగా సాగాయి.ఆ ఘట్టాలను తిలకించిన భక్తులు తన్మయత్వం పొందారు.ఘటాల ఊరేగింపులో పోతురాజుల నృత్యాలు బ్యాండ్ మేళాలు,యువత కేరింతలు డప్పుచప్పుళ్లు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి.ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుతూ ప్రతి ఏడాది ఘటాల ఊరేగింపు చేస్తామని నిర్వాహకుడు సురేష్ తెలిపారు.ఈ ఘటాల ఊరేగింపులో వందలాది మంది భక్తులు పాల్గొన్నారు.ఊరేగింపును పురస్కరించుకుని పోలీసుశాఖ పటిష్ట బందోబస్తును ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పొడవు అర్చన జయప్రకాష్,పడమటి శ్రీధర్ రెడ్డి మదూరి ప్రభాకర్ రెడ్డి,రాగిచెట్టి ఆనంద్ రెడ్డి శ్రీకాంత్ రెడ్డి, దేవాలయ కమిటీ సభ్యులు నాగని సురేష్,జీవన దాస్,గద్దల విజయ్ కుమార్,దాసరి రమేష్,నర్సింగ్ రావు యాదయ్య గడ్డం శంకర్,దేవరాజు,సుభాష్,సాయి సుమిత్ తరుణ్,తదితరులు పాల్గొన్నారు.


## పలహారం బండి పూజలలో నవరతన్ ఇండోరియా,ఎమ్మెల్యే టి.రాజాసింగ్



**నాంపల్లి,హైద్రాబాద్,జూలై22 (సూర్యరేఖ)** ఆషాఢ మాస బోనాల పండుగను పురస్కరించుకొని సటక సంగం 2.0 నిర్వాహకులు జెట్టి అశ్విన్ యాదవ్,జెట్టి విశాల్ యాదవ్,ల ఆధ్వర్యంలో నిర్వహించే ఫలహారం బండి ఊరేగింపు మహోత్సవంలో సోమవారం గోషామహల్ ఎమ్మెల్యే టి.రాజా సింగ్,శ్రీపరశురామ్ సేవా మండల్ వ్యవస్థాపక అధ్యక్షులు నవరతన్ ఇండోరియాలు వారి బృందతో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం నిర్వాహకులు గోషామహల్ ఎమ్మెల్యే టి.రాజాసింగ్,నవరతన్ ఇండోరియాలను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా నవరతన్ ఇండోరియా మాట్లాడుతూ. తెలంగాణ సంస్కృతి,సాంప్రదాయాలు ఎంతో గొప్పవని,బోనాల పండుగ ఉత్సవాలు తెలంగాణ సంస్కృతిలో భాగ మన్నారు.కష్టాలు దరిచేరకుండా కాపాడమంటూ గ్రామ దేవతలను వేడుకుంటూ బోనాల ఉత్సవాలు నిర్వహించుకోవడం అనాదిగా వస్తున్న సాంప్రదాయమన్నారు.ప్రజలు సుఖ సంతోషాలతో ఉండేలా దీవించాలని,అమ్మ వారిని కోరుకున్నట్లు నవరతన్ ఇండోరియా తెలిపారు.ఫలహారం బండి ఊరేగింపు కార్యక్రమంలో భాజపా నాయకుడు బాలాజీ హిమ్రే,వెంకటేష్ యాదవ్,ప్రవీణ్ యాదవ్,భరత్ యాదవ్,నవీన్ యాదవ్,అభిలాష్ యాదవ్ తదితర ఆలయ కమిటీ నిర్వాహకులు,స్థానికులు,భక్తులు పాల్గొన్నారు.

# శీతల పండుగను ఘనంగా నిర్వహించిన గిరిజన నాయకులు





**రామాయంపేట,జూలై22(సూర్యరేఖ)** రామాయంపేట మండలంలోని కాట్రియాల తండాలో గిరిజనుల ఆరాధ్య దేవత అయిన శీతల మాత పండుగను భక్తిశ్రద్ధలతో గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రతి ఇంటి నుండి నవధాన్యాలు సేకరించి,ఆలయానికి శోభాయాత్రగా తీసుకువెళ్లారు.గిరిజన యువకులు మహిళలు సంప్రదాయ వేషధారణలో భక్తిగీతాలు ఆలపిస్తూ, నృత్యాలు చేస్తూ పల్లెను చుట్టి శోభా యాత్ర నిర్వహించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.ఆపై శీతల మాత అమ్మవారికి నవధాన్యాలతో ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. అలాగే,తాండాలోని గోమాతలకు కూడా ప్రత్యేక పూజలు నిర్వహించి నైవేద్యం సమర్పించారు.ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ...ఈ సంవత్సరం వర్షాలు సమృద్ధిగా కురవాలని పాడిపంటలు బాగా పండాలని ప్రజలంతా ఆరోగ్యంగా సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని కోరుకున్నాం అన్నారు.ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొని,పండుగను సాంప్రదాయబద్ధంగా విజయవంతంగా నిర్వహించారు. కార్యక్రమంలో బాల్య నాయక్ ఆలయ పూజారి రాజుమహారాజ్, జత్య నాయక్ బాల్య నాయక్ వస్త్రంనాయక్,దుర్గా నాయక్ బాల్యనాయక్ కంలియా నాయక్,సర్దార్ నాయక్,శివనాయక్,రవి నాయక్,శంకర్ నాయక్, కిషన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు

# మహిళా సంఘాల రుణాలు పక్కదారి



**మహిళా సంఘాలలో అన్ని అవకతవకలే..**
**సంబంధిత అధికారుల పర్యవేక్షణ లోపం..**
**కొంతమంది సి.ఏ గ్రూప్ లీడర్ల ఇష్టారాజ్యం..**
**లెక్కలలో అవకతవకలు..**
**ప్రశ్నించిన వారిపై నిందలు..**
**గ్రూప్ సభ్యులకు తెలియకుండా..దొంగ సంతకాలతో లోన్లు..**

**ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా,జులై22(సూర్యరేఖ)** దండేపల్లి మండలం,మంచిర్యాల జిల్లా,దండేపల్లి మండలం,ముత్యంపేట గ్రామంలో కొన్ని డ్వాక్రా గ్రూప్ సంఘాలలో భారీ మొత్తంలో అవకతవకలు జరుగుతున్నాయి.గ్రూప్ సభ్యులకు తెలియకుండా సిఏ తీర్మానం రాయడం గ్రూప్ లీడర్లతో కొంతమంది కుమ్మక్కై దొంగ సంతకాలు పెట్టి లోన్లు తీసుకున్నట్లు సమాచారం.ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంఘాల అభివృద్ధి కొరకు భారీ మొత్తంలో రుణాలు అందిస్తుంటే ఈ పథకాలు సరైన అర్హులకు దక్కకుండా గద్దలు తన్నుకుపోయినట్లు గ్రూప్ సభ్యులకు తెలియకుండా కొంతమంది సి.ఏ గ్రూప్ లీడర్లు కలిసి బ్యాంకు రుణాలు తీసుకుంటున్నారు.ప్రస్తుతం తెలంగాణ ప్రభుత్వం మహిళా సంఘాలకు బడ్జెట్ విడుదల చేయడంతో పెద్ద మొత్తంలో మహిళా సంఘాలకు రుణాలు ఇవ్వాలని కోరుతుంటే మహిళా సంఘాలలోని కొంతమంది ఇలాంటి అవకతవకలకు పాల్పడుతుండడం గమనార్హం. ఇదేమిటని ప్రశ్నించిన వారికి మాకే ప్రశ్నిస్తావా.? మేం చెప్పినట్టు వినాలి. మేము చేసినట్టు చూడాలి.అంటూ వారిని గ్రూప్లో నుండి తీసివేస్తాం గ్రూప్ రుణాలు ఇప్పించమని రాజరికం చేస్తున్నారు.ఈ విషయమై గ్రూప్ సంఘాలలో గొడవలు జరిగి బ్యాంక్ మేనేజర్ కు తెలియడంతో ఇలా చేశారా అని బ్యాంక్ మేనేజర్ కంగుతిన్నారు.ఇప్పటికే సైతం (వెన్నెల గ్రూప్)ఆ గ్రూప్ సభ్యుల గొడవ తగ్గలేదు.బ్యాంకులో మంజూరైన రుణాలు బ్యాంకులోనే ఉండిపోయాయి. అక్కడ పనిచేస్తున్న సిఏ గ్రూప్ సభ్యులకు లోన్ ఇప్పించడంలో విఫలమయ్యారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇంతకు ముందు ఈ గ్రూపులలో ఇలాంటి అవకతవకలు జరుగుతే పత్రికలో వార్త ప్రచురించగా అప్పటి సంబంధిత జిల్లా అధికారి డిఆర్డిఏ శేషాద్రి సంబంధిత తనిఖీ ఆఫీసర్లను పంపించి అవకతోకలకు పాల్పడినటువంటి వారికి వార్నింగ్ ఇచ్చి సిఏపై ఇప్పటికే నాలుగు కంప్లైంట్స్ అయినాయి. మరొకసారి ఇలాంటి అవకతవకలకు పాల్పడితే సీ.ఎ పదవి నుండి తీసివేస్తామని హెచ్చరించారు. తర్వాత ఒక సంవత్సరం నిజాయితీగా మెలిగినటువంటి కొంతమంది గ్రూప్ సభ్యులు సి.ఏ.శేషాద్రి బదిలీ కావడంతో మళ్లీ అవకతవకలకు పాల్పడుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇది ఈ ఒక గ్రూపులోనే కాకుండా ముత్యంపేటలో ఉన్న దాదాపు 80 శాతం గ్రూపులలో ఇలాంటి అవకతవకలు జరుగుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.సంబంధిత జిల్లా అధికారి స్పందించి ఈ ఆవకతోకలపై చర్యలు తీసుకొని గ్రూప్ సభ్యులకు న్యాయం చేసి రుణాలు ఇప్పించాలని అవకతవకలకు పాల్పడినటువంటి వారిపై చట్టరీత్యాచర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.ఈ విషయమై సంబంధిత జిల్లా అధికారి డిఆర్డిఏ కిషన్ వెంటనే స్పందించాలని పలువురు కోరుతున్నారు.

# పెండింగ్ బకాయిలు విడుదలకై రేపు ఛలో సెక్రటేరియట్ ముట్టడి


**రాష్ట్రవ్యాప్తంగా విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి**
**ఖాళీగా ఉన్న టీచర్,ఎంఈఓ,డిఈఓ పోస్టులను భర్తీ చేయాలి**
**యుఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు జగన్**




**రామాయంపేట,జూలై22(సూర్య రేఖ)** రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని,విద్యాశాఖ మంత్రిని నియమించాలని యుఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు జగన్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన రామాయంపేట పట్టణ కేంద్రంలో ఉన్న పలు కళాశాల విద్యార్థులకు ఛలో సెక్రటేరియట్ డిమాండ్లు గురించి తెలియజేశారు.అనంతరం జగన్ మాట్లాడుతూ..విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని రేపు చలో సెక్రటేరియట్ ముట్టడికి యుఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపునివ్వడం జరిగిందని అన్నారు.గత ప్రభుత్వ మాదిరిగానే ప్రస్తుత ప్రభుత్వం విద్య రంగాన్ని తుంగలో తొక్కేస్తుందని ఆయన అన్నారు.విద్యా సంవత్సరం ప్రారంభమై నెల 20 రోజులు గడుస్తున్నా విద్యారంగం పట్ల చిత్తశుద్ధి ప్రభుత్వానికి లేదని ఆయన అన్నారు.పలు డిమాండ్లతో సెక్రటేరియట్ ముట్టడి చేపడుతున్నామని ఆయన తెలియజేశారు.ఈ మేరకు బుధవారం సెక్రటేరియట్ ముట్టడి చేపట్టబోతున్నమని తెలిపారు.ఈ కార్యక్రమంలో యుఎస్ఎఫ్ఐ మండల నాయకులు అజయ్ రాజేష్,అరుణ్,విద్యార్థులు పాల్గొన్నారు.

# రూ.23 వేల కోట్లతో రైతులందరికీ రుణమాఫీ





**రైతులకు రుణమాఫి చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే..**
**రాష్ట్ర మంత్రి,మెదక్ జిల్లా ఇంచార్జి మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి**
**సంద్రుగు శ్రీకాంత్ బ్రదర్స్ ఫలహారం బండి ఊరేగింపు**
**కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా ఇంచార్జి మంత్రి**
**ఉజ్జయిని మహంకాళి అమ్మవారిని దర్శించుకున్న మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి**

**చేగుంట,జూలై 22 (సూర్యరేఖ)** రూ.23 వేల కోట్లతో భారతదేశంలో ఏ రాష్ట్రం చేయని విధంగా తెలంగాణలోని రైతులకు రుణమాఫీ చేసిన ఘనత రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి దక్కిందని రాష్ట్ర మంత్రి,మెదక్ జిల్లా ఇంచార్జి మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి పేర్కొన్నారు.చేగుంట మండల కేంద్రంలో యువజన కాంగ్రెస్ నాయకుడు శ్రీకాంత్ బ్రదర్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఫలహారం బండి ఊరేగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉజ్జయిని మహంకాళి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు.గాంధీ చౌరస్తా వద్ద ఏర్పాటు చేసిన వేదిక మీద మంత్రి వివేక్ మాట్లాడుతూ దుబ్బాక నియోజకవర్గం కొరకు 3500 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసినట్టు వెల్లడించారు. రేవంత్ ప్రభుత్వం మహిళల కోసం ఎన్నో కార్యక్రమాలు చేసిన విషయం మర్చిపోవద్దన్నారు.రూ.9 వేల కోట్లతో సన్నబియ్యాన్ని రేషన్ కార్డు లబ్ధిదారులకు అందజేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మంత్రి వివేక్ వెంకట స్వామితో పాటు దుబ్బాక నియోజకవర్గం ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి, మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, నర్సాపూర్ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి, చేగుంట మండల పార్టీ అధ్యక్షులు నవీన్ కుమార్ తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయానికి 108 దీపాల స్టాండ్లు అందజేత




**శంకర్పల్లి,జులై22(సూర్య రేఖ)** శంకర్పల్లి మండల పరిధిలోని చందిప్ప గ్రామ శివారులో గల 11వ శతాబ్దంలో శ్రీరాముడు ప్రతిష్టించిన శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయానికి మంగళవారం కర్ణాటక రాష్ట్ర బీదర్ కు చెందిన లక్ష్మీ మెడికల్ జనరల్ స్టోర్ వారు 108 దీపాలు గల రెండు ఇత్తడి స్టాండ్లను అందజేశారు.ఈ సందర్భంగా పట్టణానికి చెందిన వ్యాపారస్తులు మిరియాల మహేష్,సంగమేశ్వర్ లను ఆలయ నిర్వాహకులు స్వామివారి శేష వస్త్రంతో సత్కరించి స్వామివారి చిత్రపటాలను బహూకరించారు.ఈ కార్యక్రమంలో ఆలయ గౌరవ అధ్యక్షుడు సదానందం గౌడ్,అర్చకులు ప్రమోద్,కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి సిపిఆర్ఎంఎస్ కార్డు పునరుద్ధరణకు మరో అవకాశం




**మందమర్రి,జులై22 (సూర్య రేఖ)** సింగరేణి విశ్రాంత కార్మికులు, వారి భార్యలకు వైద్య సేవల నిమిత్తం సింగరేణి అందిస్తున్న మెడికల్ కార్డు (సిపిఆర్ఎంఎస్) పునరుద్ధరణ కొరకు మరోసారి అవకాశం కల్పిస్తున్నట్లు పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాం సుందర్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.గతేడాది నవంబరులో ఉద్యోగులు లైవ్ సర్టిఫికెట్ సమర్పించాల్సి ఉండగా ఏరియాలోని 725 మంది ఇప్పటివరకు అందజేయలేదన్నారు.ఈ కార్డు ద్వారా సింగరేణి ఆసుపత్రులు, ఎంప్యానెల్డ్ ఆసుపత్రులలో వైద్య సేవలు పొందవచ్చని,సాధారణ జబ్బులకు రూ.15 లక్షల వరకు పరిమితి కాగా,దీర్ఘకాలిక ప్రాణాంతక వ్యాధులైన క్యాన్సర్,గుండె,ఎయిడ్స్ వంటి రోగాలను గరిష్ట పరిమితికి లేకుండా సంస్థ వైద్య ఖర్చులను భరిస్తుందని తెలిపారు.సిపిఆర్ఎంఎస్ కార్డు రెన్యువల్ చేయించుకోని పక్షంలో వైద్య సేవలు పొందేందుకు ఇబ్బందులు తలెత్తుతాయని పేర్కొన్నారు.సభ్యత్వం పొందిన రిటైర్డ్ కార్మికులు సంబంధిత ధ్రువపత్రాలను ఆన్ లైన్లో సమర్పించి కార్డు పునరుద్ధరణ చేయించుకోవాలని సూచించారు.

## దర్బార్ మైసమ్మకు మొక్కులు చెల్లించిన బండారు విజయలక్ష్మి..





**నాంపల్లి,జూలై 22(సూర్యరేఖ)** ఆషాడ మాస బోనాల పండుగను పురస్కరించుకొని హర్యానా రాష్ట్ర గవర్నర్ బండారు దత్తాత్రేయ కూతురు బండారు విజయ లక్ష్మి కార్వాన్ దర్బార్ మైసమ్మ తల్లిని దర్శించుకొని పూజలు నిర్వహించి ఆశీస్సులు పొందారు.ఈ కార్యక్రమంలో భాగంగా భారతీయ జనతా పార్టీ సెంట్రల్ జోన్ నాంపల్లి నియోజకవర్గం గుడిమల్కాపూర్ డివిజన్ అధ్యక్షులు దేవర వంశీ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కార్వాన్లో పరిసర ప్రాంతాలలోని ప్రతిభావంతులైన విద్యార్థులకు బహుమతులను అందించారు.

# పల్లెలకు ఎలక్షన్ల కల..


**స్థానిక సంస్థల ఎన్నికలకు త్వరలో నోటిఫికేషన్..**


**పట్టణాలు విడిచి గ్రామాల బాట పట్టిన ఆశా.వహులు..**

**ఓటర్లకు పలకరింపులు..ఆర్థిక సహాయాలు**

**రిజర్వేషన్లపై నేతల్లో ఉత్కంఠ..**








రాజకీయంగా కొన్నాళ్లుగా నిశ్శబ్దంగా ఉన్న పల్లెల్లో స్థానిక సంస్థల ఎన్నికలపై చర్చలు ప్రారంభమయ్యాయి.గ్రామ పంచాయతీ ఎన్నికల ను సెప్టెంబరులోగా నిర్వహించాలని హైకోర్టు ఆదేశించడంతో ప్రభుత్వానికి ఎన్నికలు నిర్వహిం చాల్సిన పరిస్థితి ఏర్పడింది.ఈ నేపథ్యంలో పల్లెల్లో మూడు నెలల ముందుగానే స్థానిక సంస్థల ఎన్నికల వాతావరణం నెలకొంది.ఏ చౌరస్తాల్లో చూసినా ఏ పార్టీ నుంచి ఎవరెవరు బరిలో ఉంటారనే చర్చలు జోరందుకున్నాయి. త్వరలో ఎన్నికల నోటిఫికేషన్ వెలువడనుండ టంతో మండలంలో జడ్పీటీసీ,ఎంపీటీసీలతో పాటు సర్పంచ్ గా పోటీ చేయాలనుకుంటున్న ఆశావహులు ప్రజలతో మమేకమవుతున్నారు. ఉదయం నుంచి పల్లెల్లో పర్యటిస్తూ పలకరింపుల తో ముందుకు సాగుతున్నారు.

**చేగుంట,జూలై 22(సూర్యరేఖ)** రాజకీయంగా కొన్నాళ్లుగా నిశ్శబ్దంగా ఉన్న పల్లెల్లో స్థానిక సంస్థల ఎన్నికలపై చర్చలు ప్రారంభమయ్యాయి. గ్రామ పంచాయతీ ఎన్నికలను సెప్టెంబరులోగా నిర్వహించాలని హైకోర్టు ఆదేశించడంతో ప్రభుత్వానికి కచ్చితంగా ఎన్నికలు నిర్వహించా ల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ నేపథ్యంలో పల్లెల్లో మూడు నెలల ముందుగానే స్థానిక సంస్థల ఎన్నికల వాతావరణం నెలకొంది.ఏ చౌరస్తాల్లో చూసినా ఏ పార్టీ నుంచి ఎవరెవరు బరిలో ఉంటారనే చర్చలు జోరందుకున్నాయి.త్వరలో ఎన్నికల నోటిఫికేషన్ వెలువడనుండటంతో మండలంలో జడ్పీటీసీ ఎంపీటీసీలతో పాటు సర్పంచ్‌గా పోటీ చేయాలనుకుంటున్న ఆశావ హులు ప్రజలతో మమేకమవుతున్నారు. ఉద యం నుంచి పల్లెల్లో పర్యటిస్తూ పలకరింపులతో ముందుకు సాగుతున్నారు. గతంలో ఎస్సీ ఎస్టీ, బీసీ రిజర్వేషన్లు మొత్తం 50శాతంగా ఉండేవి. బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించాల్సి ఉండగా, స్థానిక సంస్థల ఎన్నికల్లో సామాజిక న్యాయం పాటిస్తామని ఆ పార్టీ అధిష్ఠానం ఇప్పటికే స్పష్టం చేసింది.అయితే మిగతా పార్టీలు కూడ బీసీలకు టికెట్లు కేటాయించడంపై కసరత్తు చేస్తున్నాయి.మరో వైపు గత ప్రభుత్వం చేసిన పంచాయతీరాజ్ చట్టం- 2019 ప్రకారం స్థానిక సంస్థల్లో పదేళ్ల వరకే ఒకే రిజర్వేషన్ కొనసాగించాలి. కాగా కాంగ్రెస్ ప్రభుత్వం పాత చట్టానికి సవరణలు చేసింది.పాత విధానానికి స్వస్తి పలికి వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కొత్తగా రిజర్వేషన్ల కేటాయింపు ప్రక్రియను చేపట్టే అవకాశం ఉంది.రిజర్వేషన్లు మారే అవకాశం ఉండటంతో రాజకీయ పార్టీల నేతలు వారికి అనుకూలంగా రిజర్వేషన్ వస్తుందనే ఆశతో ముందుకు సాగుతున్నారు.అధికార పార్టీతో పాటు అన్ని పార్టీల్లోనూ స్థానిక సంస్థల్లో టికెట్ల కేటాయింపు ఎలా ఉంటుందనే ఉత్కంఠత నెలకొంది.ప్రభుత్వం ఏ క్షణమైనా రిజర్వేషన్ల ఖరారుపై ప్రకటన విడుదల చేసే అవకాశం ఉంది.ఈ నేపథ్యంలో ఆశావహులు ప్రజల ఆదరణ చూరగొనేందుకు తిప్పలు పడుతున్నారు.

**పట్టణాలు విడిచి పల్లెబాట..**

స్థానిక సంస్థల ఎన్నిక నిర్వహణ ఖాయం కావ డంతో పోటీ చేయాలనుకున్న నేతలు పట్టణాలు విడిచి పల్లెబాట పట్టారు.హైదరాబాద్ లో వ్యాపారాలు, పిల్లల విద్య కోసం పలు రాజకీయ పార్టీల నేతలు హైదరాబాద్ శివారు ప్రాంతాల్లో నివసిస్తూ అప్పుడప్పుడూ స్వగ్రామానికి వస్తుంటా రు.అయితే ఎన్నికలు సమీపిస్తుండటంతో పట్టణాలు విడిచి గ్రామాల బాటపట్టారు.ఆశావ హులు పల్లెల్లోని వారి అనుచరులతో సమావే శాలు నిర్వహిస్తూ ఎన్నికల్లో ఎలా వ్యవహరించా లనే తీరు తెన్నులపై సమాలోచనలు చేస్తున్నారు. ఉదయం నుంచే పల్లెల్లో పర్యటిస్తూ అక్క,అన్న చెల్లి,తమ్ముడు అంటూ పలకరించి యోగక్షేమాలు తెలుసుకుంటున్నారు. నాయకులు పల్లె బాట పట్టడంతో గ్రామీణంలో ముందస్తుగానే ఎన్నికల సందడి ఏర్పడింది.

**ఆదేశాలే ఆలస్యం..**

రాష్ట్ర ఎన్నికల సంఘం నుంచి ఎప్పుడు ఆదేశాలు వచ్చినా ఎన్నికలు నిర్వహించేందుకు మండల యంత్రాంగం సిద్ధంగా ఉంది.మరోవైపు హైకోర్టు తీర్పు నేపథ్యంలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లపై రాష్ట్ర ఎన్నికల సంఘం (ఎస్ఈసీ)వేగం పెంచింది. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు అధికారులు ఓటరు జాబితా సవరణ సైతం పూర్తి చేశారు. గ్రామపంచాయతీల వారీగా ఓటరు జాబితాను మండల యంత్రాంగం విడుదల చేసింది. పంచాయతీలు,వార్డులు,మండల,జిల్లా పరిషత్ స్థానాల వారీగా ఓటర్ల వివరాలను అధికారులు ఆన్లైన్ చేస్తున్నారు.స్థానిక సంస్థల వారీగా మ్యాప్లను కూడా సిద్ధం చేస్తున్నారు. ఇప్పటికే మండలంలో బ్యాలెట్ బాక్సులు సిద్ధం చేయగా, బ్యాలెట్ పేపర్ల ముద్రణ పూర్తయింది. తాజాగా మరోసారి తుది ఓటరు జాబితా సిద్ధం చేయాలని ఎన్నికల సంఘం ఆదేశించింది.గత ఏడాది జనవరి 30తో సర్పంచ్ పదవీ కాలం ముగిసింది.ప్రభుత్వం ఈ ఏడాది ఫిబ్రవరిలో ఎన్నికలు నిర్వహించాలని సన్నాహాలు చేసినా సాధ్యం కాలేదు.గతంలోనే ఎన్నికలు ఉంటాయని అధికారులు సామగ్రిని సిద్ధం చేయగా,వాటిని జిల్లా కేంద్రంలోని స్ట్రాంగ్ రూంలో భద్రపరి చారు.రిటర్నింగ్ అధికారులకు శిక్షణ సైతం ఇచ్చారు. ఏపీవోలను ఎంపిక చేయగా వారికి శిక్షణ ఇవ్వాల్సి ఉంది.చివరి దశలో ప్రభుత్వం నుంచి స్పష్టమైన ఆదేశాలు రాకపోవడంతో ఆ ప్రక్రియ నిలిచింది.తాజాగా హైకోర్టు ఆదేశాలతో స్థానిక సంస్థల ఎన్నికలపై మళ్లీ కదలిక రాగా,గ్రామీణ ప్రాంతాల్లో సందడి నెలకొంది.

# తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా నాయకుడి ముందస్తు అరెస్టు



**మందమర్రి,జులై 22(సూర్యరేఖ)** తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన మలిదశ ఉద్యమకారులకు చట్టబద్ధమైన హక్కులు కల్పించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో ఛలో హైదరాబాద్ గన్ పార్క్ కార్యక్రమం చేపట్టిన నేపథ్యంలో కార్యక్రమాన్ని అడ్డుకునేందుకు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మంచిర్యాల జిల్లా కన్వీనర్ కోలుగురి విజయ్ కుమార్ ను మంగళవారం పోలీసులు ముందస్తు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు.ఈ సందర్భంగా విజయ్ కుమార్ మాట్లాడుతూ. అమరవీరుల స్థూపం దగ్గర డాక్టర్ చీమ శ్రీనివాస్ నేతృత్వంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం గత ఏడు సంవత్సరాలుగా పనిచేస్తున్నదనీ,తెలంగాణ ఉద్యమకారులకు స్వాతంత్ర సమర యోధులతో సమాన గౌరవం,హక్కులు కల్పించి,ప్రత్యేక పెన్షన్ 300 గజాల ఇంటి స్థలం ఇంటి నిర్మాణం కోసం దళిత బంధు తరహాలో రూ.10 లక్షలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. నామినేటెడ్ పదవులలో అవకాశం కల్పించి ఉద్యోగ విద్యా రంగాలలో ఉద్యమ కారుల పిల్లలకు ప్రత్యేక రిజర్వేషన్ కల్పించాలని తెలంగాణ ఉద్యమ కారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి,ప్రత్యేక నిధి మంజూరు చేయడంతో పాటు ఉద్యమకారులనే చైర్మన్ డైరెక్టర్లుగా నియమించాలని కోరారు. తెలంగాణ ఉద్యమకారుల హక్కుల కోసం అప్పటి పిసిసి అధ్యక్షుని హోదాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు అసెంబ్లీ ఎన్నికలలో పనిచేసి కాంగ్రెస్ ప్రభుత్వం గెలవడానికి కీలక పాత్ర పోషించామని ఆయన గుర్తు చేశారు.ఇచ్చిన హామీ మేరకు ప్రజా పాలనలో దరఖాస్తులు స్వీ కరించిన అధికారులు ఉద్యమ కారుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరారు.

## ఘనంగా ఆషాడ మాస బోనాలు...



**కొల్చారం,జూలై22(సూర్య రేఖ):**ఈ మాసంలో ఆషాడ చివరి రోజు కాబట్టి తెలంగాణ వ్యాప్తంగా అమ్మవారి ఆలయాలకు భక్తులు బోనాలు సమర్పించారు.ఆషాడ బోనాలు అంటే బోనం అంటే భోజనం అని ఇది అమ్మవారికి సమర్పించే నైవేద్యం అని,గ్రామా ప్రజలు గ్రామ దేవతలకు నైవేద్యం సమర్పిస్తారు.మంగళవారం అప్పాజీపల్లి గ్రామంలో భక్తులు ఆట పాటలతో డీజే సప్పుడులతో దుర్గమ్మ,పోచమ్మ,ఆలయాలకు ఊరేగిం పుగా వెళ్లారు.ఈ కార్యక్రమంలో చింతకింది కిషన్,కొంగోటి వీరేశం కన్నెబోయిన ధనరాజ్,కన్నెబోయిన సిద్ధిరాములు,మానేపల్లి విజయ్ చలం శేఖర్,చింతల భాగయ్య,చింతల యాదయ్య, చింతల సురేందర్ చలం మల్లేశం,కన్నెబోయిన అంజయ్య,కన్నెబోయిన అశోక్ కన్నెబోయిన యాద య్య కన్నెబోయిన శ్రీనివాస్, కన్నబోయిన నర్సింలు తదితరులు పెద్ద ఎత్తు న పాల్గొని చల్లంగా చూడు తల్లి అని గ్రామ దేవతలను వేడుకున్నారు.

## మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్య సేవలు

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**మంచిర్యాల,జులై22(సూర్య రేఖ)** ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రజలకు మెరు గైన వైద్య సేవలు అందించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని కలెక్టర్ కుమార్ దీపక్ పేర్కొన్నారు.జిల్లా కేంద్రంలోని మాతా శిశు ఆసు పత్రిని మంగళవారం సందర్శించి,చికిత్స పొందుతున్న గిరిజన బాలికల వసతి గృహ విద్యార్థినులకు అందుతున్న సేవలను పరిశీలించారు. విద్యార్థినుల ఆరోగ్య పరిస్థితి ప్రస్తుతం నిలకడగా ఉందని చెప్పారు. వీరితో పాటు మరికొంతమంది వైద్య సేవలు పొందుతున్నారని తెలిపారు.

## మూడవ వార్డులో ఎల్లమ్మ జాతర ఉత్సవాలు...




**రామాయంపేట,జూలై22(సూర్య రేఖ)** కుల,మతాలకు అతీతంగా మూడవ వార్డు రేణుక ఎల్లమ్మ పలహారం బండి ఊరేగింపును నిర్వహించారు.ఈ కార్యక్రమానికి హస్నుద్దీన్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..మూడవ వార్డు యువతకు ఎప్పుడూ మద్దతుగా ఉంటానని తెలిపారు.పలహారం బండి ఉరేగింపు కార్యక్రమానికి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు,మూడో వార్డు యువత పాల్గొన్నారు.

## హోంగార్డులకు ఇంకా జీతాలు చెల్లించకపోవడం సిగ్గుచేటు

**ప్రతి నెలా ఇదే తీరు.. పట్టించుకునే వారే లేరు:మాజీ మంత్రి హరీశ్‌రావు**

హైదరాబాద్ : నెల ముగింపునకు వస్తున్నా రాష్ట్రంలోని హోంగార్డులకు ఇంకా జీతాలు చెల్లించకపోవడం సిగ్గుచేటు అని మాజీ మంత్రి హరీశ్‌రావు విమర్శించారు.. రాష్ట్రంలోని హోంగార్డు సోదరుల ఆవేదన వినపడడం లేదా అని సోషల్ మీడియా ఎక్స్(ట్విట్టర్) వేదికగా సీఎం రేవంత్‌రెడ్డిని ఆయన ప్రశ్నించారు. నెల మొదలై 22 రోజులు గడుస్తున్నా హోంగార్డులకు జీతాలు చెల్లించకపోవడం సిగ్గుచేటు అన్నారు.చిన్న జీతాలపైనే ఆధారపడి జీవిస్తున్న హోంగార్డులు, చేతిలో చిల్లిగవ్వలేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. భద్రాది కొత్తగూడెం, మెదక్, మహబూబ్ నగర్, వనపర్తి, జగిత్యాల, వరంగల్, రామగుండం, వికారాబాద్ జిల్లాల్లో పని చేస్తున్న హోంగార్డులకు జీతాలు రాలేదన్న అంశాన్ని ఈ సందర్భంగా హరీశ్‌రావు ప్రస్తావించారు. ఇంటి అద్దెలు, పిల్లల స్కూల్ ఫీజులు, రోజువారీ ఖర్చుల కోసం అప్పులు చెయ్యాల్సిన దుస్థితి నెలకొందన్నారు. ఈఎంఐలు చెల్లించకపోవడం వల్ల బ్యాంక్ అధికారులు ఫోన్లు చేసి నిలదీస్తున్న పరిస్థితి ఎదుర్కొంటున్నట్లు చెప్పారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి ప్రతి నెలా ఇదే తీరు కొనసాగుతున్నా పట్టించుకునే వారే లేరన్నారు. మాటలు కోటలు దాటితే, చేతలు గడప దాటని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వీరికి ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు. మీరు మంత్రిగా ఉన్న హోంశాఖలోనే ఇలాంటి దుర్భర పరిస్థితి తలెత్తితే వారి ఆవేదన ఇంకెవరికి చెప్పుకోవాలన్నారు. పథకాల్లో కోతలు, జీతాలు చెల్లించకుండా ఉద్యోగులకు వాతలు, మాటల్లో ఫేకుడు, ఢిల్లీకి వెళ్లి జోకుడు ఇదేనా మీకు తెలిసిందన్నారు.






## జాలీగా షికారు..
## రాయ్ లక్ష్మి ఇంతకీ ఎక్కడికెళ్లిందో తెలుసా?

కన్నడ నుంచి తెలుగులోకి ఎంట్రీ ఇచ్చి సూపర్ ఫ్యాన్ బేస్ సంపాదించుకున్న భామల్లో ఒకరు రాయ్ లక్ష్మి. కాంచనమాల కేబుల్ టీవీ మూవీతో తెలుగు ప్రేక్షకులకు హాయ్ చెప్పింది. తెలుగు, తమిళం, మలయాళం, కన్నడ భాషల్లో సినిమాలు చేస్తూ ఫాలోవర్లను పెంచుకున్న ఈ బ్యూటీ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉంటుందని తెలిసిందే. రాయ్ లక్ష్మి నెట్టింట ఫొటోలు పెట్టిందంటే చాలు లైకుల వర్షం కురుస్తుంది. ఎప్పుడూ నెట్టింట ఏదో ఒక అప్‌డేట్ షేర్ చేస్తూ తన ఫాలోవర్లలో జోష్ నింపుతుంటుంది. ఈ భామ తాజాగా బార్బీ డాళ్‌లా మారిపోయి న్యూయార్క్ వీధుల్లో షికారు చేసింది. బ్లాక్ అవుట్ ఫిట్- గ్రే హుడీ కాస్ట్యూమ్స్‌లో టైమ్స్ స్క్వేర్ వీధుల్లో తిరుగుతూ కెమెరాకు స్టన్నింగ్ ఫోజులిచ్చింది. తాజా స్టైలిష్ మోడ్రన్ లుక్‌లో ఫ్యాషన్ ఐకాన్‌గా మారిపోయి కుర్రకారుకు కంటి మీద కునుకు లేకుండా చేస్తోంది. రాయ్ లక్ష్మి ఫొటోలు ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతున్నాయి. తెలుగులో చివరగా %ఔష్ట్రవతీవ ×ర్ ష్ట్రవ ఎవఅఝ్ఖుశ్రీఖఎంష్ట్రఎఱ% సినిమాతో ప్రేక్షకులను పలుకరించిన రాయ్ లక్ష్మి.. ఆ తర్వాత మళ్లీ తెలుగు సినిమాలేమి ప్రకటించలేదు. మరి రాబోయే రోజుల్లో ఏదైనా సినిమా అనౌన్స్ చేస్తుందోమోనని ఎదురుచూస్తున్నారు అభిమానులు.

## విజయ్ దేవరకొండ కింగ్‌డమ్..
## ట్రైలర్ రిలీజ్ డేట్ ఫిక్స్

విజయ్ దేవరకొండ హీరోగా వస్తోన్న తాజా చిత్రం కింగ్‌డమ్. ఈ సినిమాకు గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో తెరకెక్కించారు. ఇప్పటికే రిలీజ్ కావాల్సిన ఈ మూవీ.. చివరికీ ఈ నెల 31 థియేటర్లలో సందడి చేసేందుకు వస్తోంది. ఈ మూవీలో విజయ్ సరసన భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్‌గా నటించింది. ఈ సినిమా కోసం విజయ్ దేవరకొండ ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. మూవీ రిలీజ్ తేదీ దగ్గర పడడంతో మేకర్స్ ప్రమోషన్స్ ప్రారంభించారు. ఈ నేపథ్యంలోనే కింగ్‌డమ్ మూవీ ట్రైలర్ తేదీని ప్రకటించారు. ఈ నెల 26న ట్రైలర్‌ను విడుదల చేయనున్నట్లు సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ వెల్లడించింది. తిరుపతిలో ట్రైలర్ గ్రాండ్ లాంఛ్ ఈవెంట్‌ను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ మేరకు విజయ్ దేవరకొండ పోస్టర్‌ను సోషల్ మీడియాలో పంచుకున్నారు. అయితే ఇటీవలే హీరో విజయ్ దేవరకొండకు డెంగ్యూ ఫీవర్ సోకింది. ప్రస్తుతం ఆయన చికిత్స తీసుకుంటున్నారు. పూర్తిగా కోలుకున్న తర్వాత కింగ్‌డమ్ మూవీ ప్రమోషన్లలో పాల్గొనున్నారు.






## అబ్బబ్బో అరాచకమే..
## సీరియల్ బ్యూటీ అందాల సునామీ..

బుల్లితెరపై విలన్ పాత్రలతో ఫుల్లుగా ఫేమస్ అయ్యింది. పవర్ ఫుల్, కన్నింగ్ విలన్ గా అద్భుతమైన నటనతో అలరిస్తుంది. మరోవైపు గ్లామర్ ఫోజులతో మతిపోగొట్టేస్తోంది. సీరియల్స్ లో ట్రెండింగ్.. అటు నెట్టింట క్రేజీ ఫోటోలతో మాయ చేస్తుంది. ఇంతకీ ఈ అమ్మడు ఎవరంటే.. రుద్రాణి అత్త.. అలియాస్ షర్మిత గౌడ. తెలుగు బుల్లితెర సినీ ప్రియులకు పరిచయం అవసరంలేని పేరు. బ్రహ్మముడి సీరియల్ ద్వారా విపరీతమైన ఫాలోయింగ్ సంపాదంచుకుంది. ఈ సీరియల్లో విలన్ పాత్రలో నటిస్తూ తనదైన ముద్ర వేసింది ఈ అమ్మడు. బ్రహ్మముడి సీరియల్లో రాజ్, కావ్యలతోపాటు రుద్రాణి పాత్రకు సైతం అభిమానులు ఉన్నారంటే అతిశయోక్తి కాదు. చీరకట్టులో కనిపిస్తూనే గ్లామర్ టచ్ ఇస్తూ నెటిజన్లను కట్టిపడేస్తుంది ఈ ముద్దుగుమ్మ. బ్రహ్మముడి సీరియల్ ద్వారా తెలుగులో తనకంటూ గుర్తింపు తెచ్చుకుంది. నిజానికి షర్మిత గౌడ కన్నడ సీరియల్ నటి. ఇప్పటివరకు కన్నడలో అనేక సీరియల్స్ చేసింది. బ్రహ్మముడి సీరియల్ తో తెలుగు తెరకు పరిచయమైంది. నెగిటివ్ పాత్రలో రఫ్పాడిస్తుంది. సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉంటూ నిత్యం ఏదోక పోస్ట్ చేస్తుంది. తాజాగా చీరకట్టులో ఆమె షేర్ చేసిన ఫోటోస్ ఆకట్టుకుంటున్నాయి. విలన్ పాత్రలో హీరోకు అత్తగా నటిస్తూనే హీరోయిన్ రేంజ్ ఫాలోయింగ్ సంపాదించుకుంది. అలాగే స్నేహితులతో కలిసి వేకేషన్ ఎంజాయ్ చేస్తున్న పోస్టులు సైతం నెట్టింట వైరలవుతున్నాయి. షర్మిత గౌడ వయసు కేవలం 32 సంవత్సరాలు. కానీ చిన్న వయసులోనే అత్త, అక్క, వదిన పాత్రలు పోషిస్తుంది. ఇప్పటివరకు కన్నడలో అలరించిన ఆమె.. ఇప్పుడు బ్రహ్మముడి సీరియల్ ద్వారా తెలుగు సినీప్రియులకు ఇష్టమైన నటిగా మారింది.

## మెప్పించే భిన్న కాన్సెప్ట్



తోట శ్రీకాంత్ కుమార్ రచన, దర్శకత్వంలో త్వరలో ప్రేక్షకుల ముందుకు రానున్న చిత్రం 'థ్యాంక్యూ డియర్'. మహాలక్ష్మి ప్రొడక్షన్స్ బ్యానర్ పై పప్పు బాలాజీ రెడ్డి నిర్మిస్తున్నారు. ధనుష్ రఘుముద్రి, హెబ్బా పటేల్, రేఖా నిరోషా ముఖ్య పాత్రల్లో నటించారు. ఇటీవల డైరెక్టర్ వివి వినాయక్ లాంచ్ చేసిన టీజర్‌కు మంచి రెస్పాన్స్ వచ్చింది. తాజాగా సోమవారం ఈ చిత్రంలోని తొలి గీతం 'చిక్కక చిక్కిన గుమ్మ'ను హీరో మంచు మనోజ్ లాంచ్ చేశారు. ఈ పాటను నిర్మాత బాలాజీ రెడ్డి స్వయంగా రాయగా, శ్రీచరణ్ ఈ పాటకు తన స్వరాన్ని జోడించారు. ఈ సందర్భంగా మంచు మనోజ్ మాట్లాడుతూ,'ఈ సినిమాలోని తొలి పాటను నేను విడుదల చేయడం సంతోషకరంగా ఉంది. ఈ చిత్రం గొప్ప విజయం సాధిం చాలని ఆశిస్తున్నా' అని అన్నారు. 'మాకు సపోర్ట్‌గా నిలిచిన మనోజ్‌కి ధన్యవాదాలు. సినిమా కూడా మంచి హిట్ అవుతుందనే నమ్మకంతో ఉన్నాం' అని నిర్మాత బాలాజీ రెడ్డి చెప్పారు.'ఈ పాటని మనోజ్ బాగా ఎంజారు చేశారు' అని సంగీత దర్శకుడు సుభాష్ ఆనంద్ అన్నారు. లైన్ ప్రొడ్యూసర్ పునీత్ మాట్లాడుతూ, 'మనోజ్ రిలీజ్ చేసిన మా తొలి ఇన్‌స్టంట్ హిట్ అయ్యింది. పాట మాదిరిగానే సినిమా కూడా హిట్ అవుతుందనే నమ్మకం ఉంది' అని తెలిపారు.

## 'రాజు గాని సవాల్' రిలీజ్‌కి రెడీ

లెలిజాల రవీందర్, రితికా చక్రవర్తి జంటగా నటిస్తున్న సినిమా 'రాజు గాని సవాల్'. లెలిజాల కమల ప్రజాపతి సమర్పణలో, ఎల్ ఆర్ ప్రొడక్షన్ బ్యానర్ పై లెలిజాల రవీందర్ నిర్మిస్తూ, దర్శకత్వం వహించారు. రక్షా బంధన్ సందర్భంగా ఆగస్టు 8న శ్రీ లక్ష్మి పిక్చర్స్ ద్వారా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. ఈ నేపథ్యంలో ఈ చిత్ర ట్రైలర్ రిలీజ్ ఈవెంట్ ఘనంగా జరిగింది. హీరోయిన్స్ డింపుల్ హయతి, రాశీ సింగ్, తెలుగు ఫిలిం ఛాంబర్ అధ్యక్షులు భరత్ భూషణ్, ప్రొడ్యూసర్స్ దామోదర ప్రసాద్, టి. రామసత్యనారాయణ, ప్రసన్నకుమార్, గీత రచయిత గోరటి వెంకన్న, నటుడు డా.భద్రం ముఖ్య అతిథులుగా ఈ వేడుకలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా దర్శకుడు, నిర్మాత, హీరో లెలిజాల రవీందర్ మాట్లాడుతూ, 'మా మూవీ ట్రైలర్ లాంచ్‌కు వచ్చిన పెద్దలు అందరికీ థ్యాంక్స్. ఇలాంటి పెద్దల మధ్య నా మూవీ ఈవెంట్ జరుపుకోవాలని కొన్నేళ్లుగా కలగం టున్నాను. అది ఈ రోజు నెరవేరడం హ్యాపీగా ఉంది. మా జీవితాల్లో జరిగిన కొన్ని రియల్ ఇన్సిడెంట్స్‌ను ఆధారంగా చేసుకుని రూపొందించిన చిత్రమిది. సహజంగా ఉండేందుకు కవాడిగూడ రియల్ లొకేషన్స్‌లో షూటింగ్ చేశాం. మధ్య తరగతి వారి జీవితంలో ఎన్నో సవాళ్లు ఉంటాయి. అలాంటి సందర్భంలో ఒక పెద్ద సమస్య ఎదురైతే ఆ మిడిల్ క్లాస్ పర్సన్ ఎలా ఎదుర్కొన్నాడు అనేది ఈ చిత్రంలో చూస్తారు. ఫ్యామిలీ బాండింగ్స్, స్నేహితుల మధ్య ఉండే అనుబంధాలను ఆకట్టుకునేలా తెరకెక్కించాం. సినిమా టెక్నికల్‌గా క్వాలిటీగా ఉండాలని టాప్ టెక్నీషియన్స్‌ను పెట్టుకున్నాం. యశ్వంత్ నాగ్ మ్యూజిక్‌లో రామ్ మిరియాల, అనురాగ్ కులకర్ణి, గోరటి వెంకన్న వంటి సింగర్స్ సాంగ్స్ పాడారు. ఈ సినిమా చూసి బాపిరాజు క్లాసికల్ మ్యూజికల్ హిట్ అవుతుందనటం హ్యాపీగా ఉంది' అని అన్నారు.



Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,